

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 62 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 02-03-2026 | పేజీలు :12 | వెల :03/-


పాక్ నిష్క్రమణ- సెమీఫైనల్ వేదికలు ఖరారు..!



## దాహార్తి తీరాలి- అభివృద్ధి పరుగులు పెట్టాలి: జడ్పీ వేదికగా ఉమ్మడి జిల్లాల కార్యచరణ

-వేసవి సవాళ్లపై జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమరశంఖం

-తాగునీరు, విద్య, బడ్జెట్ అంశాలపై సుదీర్ఘ చర్చ.. రూ. 2,500 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదనలు

-పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు: కలెక్టర్ల హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఖచ్చితంగా, ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ సమావేశం ప్రాధాన్యతను చాటిచెబుతూ, పత్రికా పాఠకులను ఆకట్టుకునేలా మరింత పదునైన శీర్షికలతో, సమగ్రమైన విశ్లేషణతో కూడిన వార్తా కథనం ఇక్కడ ఉంది: ఉమ్మడి కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారింది. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ భేటీలో తాగునీటి ఎద్దడి నివారణే ప్రధాన అజెండాగా సాగింది. వేసవి పొడసూపుతున్న తరుణంలో "చుక్క నీటి కోసం సామాన్యుడు రోడ్డెక్కకూడదు" అనే స్పష్టమైన సంకేతాన్ని చైర్మన్ అధికారులకు పంపారు.

మిగతా 2 లో ..........

## అమరావతిలో జస్టిస్ సిటీ ఏర్పాటుకు సహకరిస్తాం: సీఎం చంద్రబాబు



విజయవాడ, మార్చి 01: రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు 33 వేల ఎకరాలు ఇవ్వడమే మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్) విజయానికి ఉదాహరణ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడ వేదికగా జరిగిన ఆర్బిట్రేషన్ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో జస్టిస్ సిటీ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. విజయవంతమైన మధ్యవర్తిత్వానికి గౌరవ వేతనం ఇస్తామన్నారు.అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీ, ఇంటర్నేషనల్ లా కౌన్సిల్‌కు సహకరిస్తామని పేర్కొన్నారు. అమరావతిలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. అమరావతిని 'బ్లూ-గ్రీన్' సిటీగా నిర్మాణం చేస్తామని ప్రకటించారు. ఈ రోజు (ఆదివారం) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాజధాని అమరావతిలోనే ఉన్నారన్నారు. ఆయన ఇక్కడ ఉండడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.జస్టిస్ సూర్యకాంత్.. ఈ రోజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని ఇక్కడికి వచ్చారని తెలిపారు. రాజధాని కోసం రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు ఇచ్చారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. రాజధాని అమరావతిని గొప్ప నగరంగా నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. అమరావతిలో నివసించే వారు 20 ఏళ్లు ఎక్కువగా జీవిస్తారన్నారు.2047 నాటికి భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. మన దేశానికి యువత, టెక్నాలజీ పెద్ద బలమని ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

## తెలుగు వారి భద్రతపై ముఖ్యమంత్రి ఆందోళన



పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యంగా ఇరాన్, దుబాయ్ తదితర దేశాల్లో చిక్కుకున్న వారు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాలు జారీ చేస్తున్న మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమన్వయం కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విదేశాల్లో ఉన్న వారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కోరారు.

## ఇరాన్ యుద్ధ ప్రభావం హైదరాబాద్ కుటుంబాల్లో ఆందోళన



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం హైదరాబాద్ నగరంలోని వందలాది కుటుంబాల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడుల నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన సుమారు తొమ్మిది వందల మంది విద్యార్థులు యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయినట్లు సమాచారం. ముఖ్యంగా టెహ్రాన్, కుమ్ నగరాల్లో వైద్య విద్యతో పాటు ఇతర ఉన్నత విద్యలు అభ్యసిస్తున్న విద్యార్థుల పరిస్థితిపై కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ, టోలీచౌకి, నాంపల్లి తదితర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇరాన్‌లో ఉన్నట్లు తెలిసింది.

## ఎఐని మానవ జాతి సంక్షేమానికి ఉపయోగించాలి




ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపై ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం ఉందని, ఎఐని మానవ జాతి సంక్షేమానికి ఉపయోగించే విధంగా చర్యలు ఉండాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులు, వాల్‌మార్ట్ ఇండియా సైబర్ సెక్యూరిటీ హెడ్ ఎస్ దిలీప్‌కుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లాంలోని చలపతి ఇంజనీరింగ్ కాలేజిలో ఆదివారం జరిగిన జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నో వర్క్‌షాప్‌లో ఆయన ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. దిలీప్‌కుమార్ మాట్లాడుతూ గత మూడు శతాబ్దాలలో పారిశ్రామిక విప్లవం, సాంకేతిక విప్లవం జరిగాయని, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విప్లవం జరగబోతుందన్నారు.

## రోడ్డు రవాణా శాఖపై తప్పుడు ప్రచారాలకు హెచ్చరిక



రోడ్డు రవాణా శాఖపై తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఆర్టీసీ నియామక ప్రక్రియపై జరుగుతున్న అపోహలకు ఆయన స్పష్టీకరణ ఇచ్చారు. ఆర్టీసీ నియామకాలకు ఆర్టీసీకి నేరుగా సంబంధం లేదని, ఈ నియామకాలు పోలీసు నియామక విభాగం పరిధిలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. డ్రైవర్ అర్హతల విషయంలో ఆరు అడుగుల ఎత్తు తప్పనిసరి అనే ప్రచారం పూర్తిగా తప్పని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్ పదవికి కనీస ఎత్తు ఐదు అడుగులు మూడు అంగుళాలు లేదా 160 సెంటీమీటర్లు మాత్రమేనని వివరించారు. అభ్యర్థులు తప్పుడు సమాచారాన్ని నమ్మి అయోమయంలో పడవద్దని సూచించారు. టికెట్ అనువర్తనంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని మంత్రి తెలిపారు. సేవలు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులు నిర్భయంగా సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు.రోడ్డు రవాణా శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజలు అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రష్మిక



వివాహ విందుకు ఆహ్వానం. ఆత్మీయ భేటీ, అందమైన బహుమతికి కృతజ్ఞతలు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని సినీ నటుడు సినీ నటి రష్మిక మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట తమ వివాహ విందుకు ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గీత, నైమిషాతో కలిసి ఆత్మీయంగా సమయం గడిపినట్లు పేర్కొన్నారు. ఈ భేటీ ఎంతో మధురంగా సాగిందని రష్మిక తన సందేశంలో వెల్లడించారు. ముఖ్యమంత్రి కుటుంబంతో జరిగిన ముచ్చట్లు ఎంతో సంతోషాన్ని కలిగించాయని చెప్పారు. అందించిన అందమైన బహుమతికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.సమేతంగా విచ్చేసి ఆశీర్వదించాలని ఈ జంట కోరినట్లు సమాచారం. రాజకీయ, సినీ వర్గాల్లో ఈ భేటీ చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి కుటుంబంతో జరిగిన ఈ ఆత్మీయ సమావేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రసారం అవుతోంది.వివాహ విందుకు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆశీర్వదించాలని ఈ జంట కోరినట్లు సముఖ్యమంత్రి కుటుంబంతో జరిగిన ఈ ఆత్మీయ సమావేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రసారం అవుతోంది. మాచారం. రాజకీయ, సినీ వర్గాల్లో ఈ భేటీ చర్చనీయాంశంగా మారింది.

## బిజెపి పతనం ప్రారంభమైంది :కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బిజెపి పతనం ప్రారంభమైందని ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం ఆయన ఆదివారం జంతర్ మంతర్‌లో ఏర్పాటు చేసిన మొదటి బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ అవినీతిపరుడు అని, బిజెపి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ''మిత్రులారా.. ఇది జంతర్‌మంతర్. ఇక్కడి నుండే ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొట్టారు. జంతర్‌మంతర్‌కి ఈరోజు చారిత్రాత్మక రోజు కానుంది. నేటి తారీఖును గుర్తుంచుకోండి. నేటి నుండే బిజెపి పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది" అని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రధాని మోడీచర్యలు తీసుకోరు. ఎందుకంటే ఆయన వ్యక్తిగతంగా అవినీతిలో పాలుపంచుకుంటున్నారు లేదా ఆయన పార్టీ సభ్యులు లేదా స్నేహితులు భారీ స్కామ్‌లలో భాగస్వాములై ఉన్నారు. నేను అవినీతిపరుడిని కాదు. మోడీ అవినీతి చేస్తున్నారు" అని మండిపడ్డారు.ఐతాను పదేళ్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రధాని మోడీ తనపై ఎన్ని దాడులు చేశారో తనకు తెలియదని, అయితే ఒక్క పైసా అవినీతిని కూడా కనుగొనలేదని అన్నారు. ''పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న నేను చాలా ఫైళ్లపై సంతకాలు చేశాను. ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన ఒక కాంట్రాక్టర్ లేచి నిలబడి కేజ్రీవాల్ నన్ను డబ్బు అడిగారు అని చెప్పినా నేను రాజకీయాలను వదిలేస్తాను" అని అన్నారు.కానీ ఢిల్లీ కోర్టు మోడీజీ మీరు అబద్ధం చెబుతున్నారు. కేజ్రీవాల్ నిజాయితీ పరుడని అన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 02/03/2026

## ఈ నెల 2వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.

సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల.

ఈ నెల 02వ తేదీన (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## కేసి లో పడి యువకుడు గల్లంతు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 1:

కర్నూలు కడప కాలువలో ఈత కొట్టడానికి కాలువలో పడి యువకుడు గల్లంతైన సంఘటన బండి ఆత్మకూరు మండలంలో ఆదివారం నాడు జరిగింది. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం శివరామపురం గ్రామానికి చెందిన నారి పెద్ది హేమంత్(17) అనే యువకుడు ఈత కొట్టడానికి సింగవరం కేసీ కెనాల్ వద్ద దిగినట్లు తెలుస్తోంది. కడప కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో యువకుడు కాలువలో మునిగిపోయి గల్లంతయ్యాడు. గల్లంతైన యువకుడు హేమంత్ పల్లె సృజన స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో 56వ చిన్న శోదయాత్ర జ్ఞాన యాత్ర గ్రామాల శోధన కార్యక్రమం పేరుతో కొందరు వ్యక్తులు నిర్వహిస్తున్న కార్యక్రమం లో మూడు రోజులపాటు వీరితో సంఘర్షణకు వచ్చినట్లుగా తెలుస్తుంది. పాణ్యం మండలం సుగాలి మెట్ట దగ్గర శుక్రవారం 20 మంది గ్రూపుగా ఏర్పడి ప్రారంభమైన యాత్ర శనివారం రాత్రి బండి ఆత్మకూరు మండలం సింగవరం గ్రామంలో బస చేసినట్లుగా తెలియ వచ్చింది. ఆదివారం ఉదయం బండి ఆత్మకూరుకు వస్తూ హేమంత్ ఈత కొట్టడానికి కేసీ కెనాల్ లో దూకాడని ఈ నీటి ఉధృతి ఎక్కువ ఉన్నందున కాలువలో పడి గల్లంతయ్యాడని సహచరులు పేర్కొన్నారు. వీరి బృందానికి బ్రిగేడియర్ పోగుల గణేశం అనే వ్యక్తి శోధాయాత్రను నడిపిస్తున్నట్లుగా బృందం సభ్యులు పేర్కొన్నారు. కేసీ కాలువలో హేమంత్ అనే యువకుడు గల్లంతయిన సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు.డ్రోన్ టీంతో పాటు పాతాలగంగ బృందం సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి హేమంత్ ఆచూకి లభించలేదు. కాలువలో ఎనిమిది అడుగుల లోతులో నీటి ప్రవాహం ఉండటంతో హేమంత్ చాలా దూరం నీటిలో కొట్టుకొని పోయి ఉంటాడని అధికారులు భావిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాలువలో నీటి సామర్థ్యాన్ని తగ్గించారు. మద్దిలేరు వాగు వద్ద ఉన్న గండ్లను కూడా ఎత్తివేసి నీటిని దిగువ ప్రాంతానికి వదిలే ప్రయత్నాలు చేశారు. సాయంత్రం నాటికి కాలువలో ఆరడుగుల నీటి సామర్థ్యం మాత్రమే ఉంది. అయినప్పటికీ అందరూ హేమంత్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతూనే ఉన్నారు.

## మంగళవారం చంద్రగ్రహణం

కొత్తూరు సుబ్బరాయుడు ఆలయం మూసివేత



పాణ్యం మార్చి 1 పల్లె వెలుగు :

మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఈనెల 3వ తేదీ మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం ఏకాంత సేవలు అనంతరం ఆలయం మూసి వేయబడునని ఆలయ ఈవో రామకృష్ణ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ తెలిపారు.తిరిగి బుధవారం ఉదయం 5.గంటలకు ఆలయ శుద్ధి సంప్రోక్షణ అనంతరం భక్తులకు పునర్దర్శనం కల్పించబడునని వారు తెలిపారు.

## నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్సర్స్ ఆపరేషన్ నిర్వహణ







సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్ళు స్వాధీనం.

ఇన్స్పెక్టర్ అస్రార్ భాష.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం జావళి ఐపీఎస్ సూచనలతో నేటి తెల్లవారుజామున రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అస్రార్ భాష , స్థానిక పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనగర్ మరియు ఫకీర్ పేట నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనగర్ నందు నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు.

## ఆత్మకూరు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన

-తల్లిదండ్రుల ఆశయాల కోసం బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దండి.

-మత్తు పదార్థాలు బానిసలుగా ఉండే వారిపై ప్రత్యేక నిఘా ఉంచండి.

-విద్యార్థుల సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురండి.

-ఆత్మకూరు డి

.ఎస్.పి, ఆర్. రామంజి నాయక్, అర్బన్ సిఐ ఓ. మహేశ్వర్ రెడ్డి.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

తల్లిదండ్రుల ఆశయాల కోసం విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు ముందుగా పాఠశాల ప్రత్యేక అధికారిని శ్యామలాదేవి డీఎస్పీ సీఐలను మర్యాదపూర్వకంగా పుల పుష్పలతో గౌరవంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డి.ఎస్.పి, సిఐ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు విద్యార్థులకు కస్తూర్బా పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని కొనియాడారు. చదువుతో బంగారు భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడుతున్నారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా ఉండే వారిపై ప్రత్యేక నిగా ఉంచాలని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తులను ఉన్నత స్థాయి శిఖరాలకు చెరుకునే విధంగా ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ఆ సమస్యల్ని పోలీసుల దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తామని అన్నారు. ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపురం గ్రామం నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ







అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు

జరిమానా,11 అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం.

బండిఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం జావళి ఐపీఎస్ సూచనలతో నేటి ఉదయం తెల్లవారుజామున బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్ తమ సిబ్బంది సహాయంతో సమస్యాత్మక గ్రామమైన లింగాపురం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు అనుమానాస్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాల,సి సి కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

పల్లె వెలుగు



# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మిస్టర్ మిస్ చాణక్య కార్యక్రమం







**నంద్యాల ప్రతినిధి. మార్చి 01 (పల్లె వెలుగు ):**

ఇంగ్లీష్ విభాగం ప్రతిష్టాత్మకమైన ఐదు రోజుల మెగా పోటీని "మిస్టర్ మిస్ చాణక్య - 2026" నిర్వహించింది, ఇది విద్యార్థుల బహుమితీయ నైపుణ్యాలను అంచనా వేయడానికి మరియు పెంపొందించడానికి రూపొందించబడిన డైనమిక్ వేదిక. సంఖ్యా సామర్థ్యం, మౌఖిక సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆకస్మికత, నిర్ణయం తీసుకోవడం మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను అంచనా వేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. వివిధ విభాగాల నుండి 1800 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో అద్భుతమైన స్పందన కనిపించింది, ఇది సంస్థ యొక్క పోటీ స్ఫూర్తిని మరియు విద్యా ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.పోటీ నాలుగు కఠినమైన స్థాయిలలో నిర్వహించబడింది. మొదటి స్థాయిలో సంఖ్యా తార్కికం, మౌఖిక నైపుణ్యం, తార్కిక విశ్లేషణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించే సమగ్ర నైపుణ్య పరీక్ష ఉంటుంది. అర్హత సాధించిన వారు గ్రూప్ డిస్కషన్ రౌండ్‌కు చేరుకున్నారు, ఇక్కడ వారి ఆలోచనల స్పష్టత, నాయకత్వ లక్షణాలు మరియు జట్టుకృషిని అంచనా వేస్తారు. "ఫ్లోర్ క్రాసింగ్" రౌండ్ అని పిలువబడే మూడవ స్థాయి, ఆకస్మికత మరియు మనస్సు యొక్క ఉనికిని పరీక్షించింది, . చివరి స్థాయిలో ప్యానెల్ ఇంటర్వ్యూ ఉంది, ఇక్కడ షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను వ్యక్తిత్వం, భావోద్వేగ మేధస్సు, నైతిక తార్కికం, దృష్టి మరియు మొత్తం ప్రజెంటేషన్ నైపుణ్యాలపై నిపుణుల బోర్డు మూల్యాంకనం చేసింది. 1800 మంది పాల్గొనేవారి నుండి, 300 మంది జీడి లోకి ప్రవేశించారు.మరియు 30 మంది ఫ్లోర్ క్రాసింగ్‌లో ప్రవేశించారు మరియు 10 మంది అసాధారణ అభ్యర్థులు మాత్రమే చివరి రౌండ్‌కు షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. ఫైనలిస్టులతో వ్యక్తిగతంగా సంభాషించిన రాష్ట్ర అధ్యక్షుడు దినకర్ రెడ్డి ఉండటంతో ఈ కార్యక్రమం మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఆయన సంభాషణ జాతీయ సేవ, దేశ నిర్మాణంలో యువత బాధ్యత మరియు నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక దృశ్యంలో నిరంతర రీస్కిల్లింగ్ మరియు అప్‌స్కిల్లింగ్ యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించింది. విద్యార్థులు తమ వ్యక్తిగత వృద్ధిని సమానత్వం, స్థిరమైన వ్యవసాయం, ఆవిష్కరణ-ఆధారిత పురోగతి మరియు శాంతి వంటి జాతీయ మరియు ప్రపంచ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో సమలేఖనం చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. ఆయన ప్రసంగం ఫైనలిస్టులను సమ్మిళిత అభివృద్ధి మరియు సామాజిక సామరస్యానికి కట్టుబడి ఉన్న బాధ్యతాయుతమైన నాయకులుగా మారడానికి ప్రేరేపించింది.ప్యానెల్ ఇంటర్వ్యూ తర్వాత, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శీర్షికలు అధికారికంగా ప్రకటించబడ్డాయి. గ్రాండ్ ఫినాలేలో ఎఐఎంఎల్ విభాగాలు విజేతలుగా నిలిచాయి. ఎఐఎంఎల్ కి చెందిన కేశవ్ తేజ హరిప్రియ వరుసగా మిస్టర్ మరియు మిస్ చాణక్య టైటిల్ విజేతలుగా ప్రకటించారు.రన్నరప్ స్థానాలను స్నేహ జునైద్ గెలుచుకున్నారు. టైటిల్ విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు, టాప్ 10 ఫైనలిస్టులందరికీ వారి అత్యుత్తమ పనితీరు మరియు నైపుణ్యానికి గుర్తింపుగా బహుమతులు మరియు జ్ఞాపికలతో సత్కరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం విజేతలను అభినందించారు మరియు సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొనమని వారిని ప్రోత్సహించారు. ప్రతిభ సముపార్జన కోసం ఇంత గొప్ప భారీ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఇంగ్లీష్ విభాగం సమిష్టి కృషిని యాజమాన్యం ప్రశంసించింది.వెంకటేశ్వరులు, సమన్వయకర్త కె. శ్రీలత మరియు ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులు లావణ్య పరుచూరి, ఎం. రాజా,శైలజ మరియు మిస్ యూనిస్ బాగా సమన్వయం చేసుకుని వివిధ స్థాయిల మూల్యాంకనదారులుగా వ్యవహరించారు మరియు ఈవెంట్ యొక్క గొప్ప విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.మిస్టర్ & మిస్ చాణక్య - 2026" అనేది మేధోపరమైన అంచనాను నాయకత్వ శిక్షణ మరియు నైతిక అవగాహనతో మిళితం చేసిన ఒక అద్భుతమైన చొరవగా నిలిచింది. ఈ కార్యక్రమం క్యాంపస్‌లోని అత్యుత్తమ ఐకాన్‌లను గుర్తించడమే కాకుండా, నమ్మకంగా కమ్యూనికేటర్లు, విశ్లేషణాత్మక ఆలోచనాపరులు మరియు జాతీయ అభివృద్ధికి మరియు ప్రపంచ స్థిరత్వానికి అర్థవంతంగా దోహదపడటానికి సిద్ధంగా ఉన్న సామాజికంగా బాధ్యతాయుతమైన పౌరులను అభివృద్ధి చేయడంలో ఆంగ్ల విభాగం యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.

# లింగాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్





**బండిఆత్మకూరు పల్లె వెలుగు మార్చి1:**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు,ఏ ఎస్ పి మందా జావళి సూచనల మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున లింగాపురం గ్రామంలో ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి ఇళ్లను తనిఖీ చేశారు ద్విచక్ర వాహనాలకు సరియైన ధ్రువపత్రాలు లేని కారణంగా జరిమానా విధించారు 11 అక్రమ మద్యం బాటీలు స్వాధీనం చేసుకొని వల్లేపు ఈశ్వరయ్య అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తదనంతరం గ్రామంలో గ్రామస్తులందరినీ సమైక్యపరిచి ఒక సమావేశాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు,సైబర్ భద్రత, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు, కొత్త చట్టాల ఏర్పాటు తదితర వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# కొత్తూరు దేవస్థానానికి కిలో వెండి నాగ పడగ వితరణ



**పాణ్యం మార్చి 1 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం బనగానపల్లె మండలం పలకూరు గ్రామానికి చెందిన ఉప్పరి సుబ్బరాయుడు కుమారుడు రాజు వారి కుటుంబ సభ్యులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావటంతో మొక్కుబడిగా 3 లక్షల 50 వేల రూపాయలు విలువగల 1,కేజీ 50 గ్రాముల వెండి నాగ పడుగను,అలాగే అన్నదానమునకు భక్తులు బియ్యం, నిత్యవసర సరుకులు విరాళంగా అందించినట్లు ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు.దాతల కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు,అర్చనలు విశేష పూజలు, నిర్వహించి శాలువా పూల మాలతో ఘనంగా వారిని సత్కరించి తీర్థ ప్రసాదములు స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, కృష్ణయ్య స్వామి,దాతల కుటుంబ సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయం: ఎన్.ఎమ్.డి. ఫిరోజ్







**నంద్యాలలో ఘనంగా రంజాన్ ఈద్ కిట్ల పంపిణీ.**


**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

పేద వారు కూడా రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో నంద్యాల జమీయతే ఉలేమా హింద్ మరియు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రంజాన్ ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నంద్యాలలో ఘనంగా జరిగింది. ఆలమీ సదర్ జమీయత్ ఉలమా ఎ హింద్ హజ్రత్ మౌలానా అర్షద్ మదని సాహెబ్ దామత్ బర్కాతుహుం. సుబే ఆంధ్ర తెలంగాణ సదర్ హజరత్ మౌలానా ముఫ్తీ గయాసుద్దీన్ సాహెబ్ రెహ్మానీ వ ఖాస్మీ దామత్ బర్కాతుహుం. సుబే ఆంధ్ర తెలంగాణ జనరల్ సెక్రటరీ హజరత్ మౌలానా ముఫ్తీ మెహమూద్ జుబేర్ ఖాస్మీ దామత్ బర్కాతుహుం. వారి యొక్క మార్గదర్శకత్వంలో నంద్యాల కుబ్రా మసీదు నందు జిల్లా ఇమాముల సంఘం మరియు జమీయతే ఉలేమా హింద్ అధ్యక్షులు మౌలానా అంజద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి. ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేద కుటుంబాలకు 150 రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు తోడ్పాటు అందించడం గొప్ప విషయమని ఎన్.ఎమ్.డి. ఫిరోజ్ కొనియాడారు. సంస్థల సేవలు: జమీయతే ఉలేమా హింద్ సంస్థ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటుందని, వారి సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేద ముస్లిం సోదరుడు పండుగ పూట ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఈ కిట్లను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమీయతే ఉలేమా హింద్ ప్రతినిధులు, 1.అబూబకర్ సిద్ధిఖీ సాహెబ్ 2.మౌలానా మెహబూబ్ బాషా సాహెబ్ 3.మౌల్వి అబ్దుల్ రావుఫ్ సాహెబ్ 4.హాఫీజ్ అబ్దుల్ సలాం సాహెబ్ 5.హాజీ ఇలియాస్ సాహెబ్ చాబూల్ 6.హాఫీజ్ అబ్దుల్ రజాక్ 7.హాఫీజ్ అబ్దుల్ రెహమాన్ 8.హాఫీజ్ ఖాజా 9.మౌలానా జబీహుల్లా 10.మౌలానా అబ్దుల్ కలాం 11.హాఫీజ్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగళవారం చంద్ర గ్రహణం ఆలయము మూసివేత

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**పల్లె వెలుగు పాణ్యం.**



ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయము మార్చి 3వ తేదీన మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం ఏకాంత సేవల అనంతరం మూసి వేయబడునని ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మలు సంయుక్తంగా తెలిపారు. మరల బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయ శుద్ధి,సంప్రోక్షణ అనంతరం భక్తులకు పునఃదర్శనం కల్పించ బడునని వారు తెలిపారు. ఈ విషయమును భక్తులు అందరూ గమనించ గలరని వారు కోరారు.

# బి.ఎస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజు నియామకం

**-నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్**

**-రాయదుర్గం నుంచి రాష్ట్ర స్థాయి పదవికి ఎంపికపై హర్షాతిరేకాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన చిందనూరు నాగరాజు నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ గారు ఈ కీలక బాధ్యతలను అప్పగిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. చిందనూరు నాగరాజుకు రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉంటూ, బహుజన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కర్నూలు జిల్లా కమిటీ శుభాకాంక్షలు: నాగరాజు నియామకం పట్ల కర్నూలు జిల్లా బి.ఎస్.పి ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ మరియు జిల్లా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వారు నాగరాజుకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. "మృదు స్వభావి, నిబద్ధత గల నాయకుడు నాగరాజు గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం సంతోషకరం. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం



చేయాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. ఈ నియామకం పట్ల రాయదుర్గం నియోజకవర్గంతో పాటు ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

## నంద్యాలలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి: మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు 'కాప్స్ రాక్స్' వినతి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆదివారం నంద్యాల జిల్లా 'కాప్స్ రాక్స్' అడ్మిన్లు మరియు బలిజ సంఘం ప్రతినిధులు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి వినతిపత్రం అందజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి ఫరూక్ ని కలిసిన ప్రతినిధులు, రాయలసీమను రత్నాల సీమగా మార్చిన అపర భగీరథుడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఉండటం ఈ ప్రాంత గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముఖ్యంగా పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియం సమీపంలో విగ్రహ ఏర్పాటుకు తగిన స్థలాన్ని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి ఫరూక్ ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి శ్రీనివాస్, నంద్యాల జిల్లా అడ్మిన్ కామిని మల్లికార్జున మాట్లాడుతూ "దక్షిణ భారత జవజీవాలను కాపాడిన మహాచక్రవర్తి రాయల వారి ఆశయాలను భావితరాలకు తెలియజేయాలన్నదే మా సంకల్పం అని . నంద్యాలలో భారీ విగ్రహ ఏర్పాటు ద్వారా బలిజల ఐక్యతను చాటి చెప్పాలన్నారు . ఈ కార్యానికి ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి సభ్యులు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్స్ రాక్స్ జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి శ్రీనివాస్, నంద్యాల జిల్లా అడ్మిన్ కామిని మల్లికార్జున, వర్ధన్ శెట్టి రాజారాం, సభ్యులు గుద్దేటి వెంకటేశ్వర్లు, తోట భూపాల్, బద్రి సుబ్బరాయుడు, సింహాద్రి సురేష్ బాబు, అనుముల శ్రీనివాసులు, సాయిరాం, కొప్పుల మురళి, పల్లె భీమ్ శంకర్, పత్తి మహేష్, పత్తి వెంకటేశ్వర్లు, మిడత వెంకటేశ్వర్లు, దేవసం గిరిబాబు, గూడూరు మహేష్, అరిగల్ లింగం, తోట కిట్టు, ఆర్జీఎం సుబ్బయ్య, కొప్పుల భూపాల్, కొమ్మ శ్రీహరి మరియు ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బారాయునికి ఒక కేజీ వెండి నాగ పడిగె విరాళము

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**పల్లె వెలుగు పాణ్యం.**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఒక కేజీ యాభై గ్రాముల వెండి నాగపడిగె మరియు అన్నదానమునకు నిత్యవసర సరుకులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన ఉప్పరి సుబ్బరాయుడు (రాజు) వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 3లక్షల 50 వేలు విలువగల ఒక కేజీ యాభై గ్రాముల వెండి నాగపడిగెను మరియు అన్నదానమునకు సుమారు 70 వేలు విలువగల నిత్యవసర సరుకులు వితరణ జేసి అన్నదానమును నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, క్రిష్ణయ్య స్వామి, దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుజల ప్లాంట్ల పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వండి

**10వ తరగతిలో 100 % ఉత్తీర్ణత లక్ష్యం.**

**జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య నివారణతో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు విద్యుత్ శుద్ధజలాన్ని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటిసరఫరా, విద్యాశాఖ, పౌర సరఫరాలు, 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ మరియు 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనాల బడ్జెట్ తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను పూర్తిగా నివారించడం తో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు శుద్ధమైన తాగునీటిని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎనిమిది మండలాల్లో ఎన్ని సుజల ప్లాంట్లు పనిచేస్తున్నాయి, వాటి స్థితిగతులు ఎలా ఉన్నాయి అనే అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా రంగానికి సంబంధించి 'నాడు-నేడు' కార్యక్రమం కింద వివిధ పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తి అయిన పనులకు సంబంధించిన బకాయి బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్‌తో పాటు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులందరూ ఆమోదించాలని కోరారు. అలాగే వివిధ స్థాయి సంఘాలు (స్టాండింగ్ కమిటీలు) తీసుకున్న తీర్మానాలను కూడా సభ ద్వారా ధృవీకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, విద్యా రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని చైర్మన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ సారాంశం (అన్ని గణాంకాలు కోట్లలో) 202627 అంచనా బడ్జెట్: సుమారు 724.11 కోట్లు ఆదాయం, 718.77 కోట్లు వ్యయం అంచనా. 202526 సవరించిన బడ్జెట్: 586.03 కోట్లు. పోలిక: 202526 అసలు అంచనా బడ్జెట్ (830.78 కోట్లు)తో పోలిస్తే సవరించిన బడ్జెట్‌లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అభ్యర్థనలు, సమస్యలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమగ్రంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూనెపల్లె నుండి కోవెలకుంట్ల వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న బోర్లు ప్రభావితమవుతున్నాయని స్థానిక ఎంపీపీ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, జాతీయ రహదారి అధికారులతో చర్చించి బోర్ల పునరుద్ధరణకు చర్యలు చేపడతామని తెలిపారు. డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, తరగతి గదులు సరిపోక విద్యార్థులు నేలపై కూర్చుని చదువుతున్న పరిస్థితి ఉందని సభ్యులు పేర్కొన్నారు. డెస్కులు, ఇతర కనీస వసతులు అందలేదని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారుల బృందంతో స్థల పరిశీలన జరిపించి అవసరమైన సదుపాయాలు, ముఖ్యంగా ఫ్లోరింగ్ పనులు తక్షణమే పూర్తి చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. డోన్ ప్రాంతంలో రేషన్ కార్డులకు పిల్లల పేర్లు చేర్చడంలో సమస్యలు ఉన్నాయని జెడ్పీటీసీ సభ్యుడు వెల్లడించారు. వెంటనే స్పందించిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ద్వారా అర్హుల వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని జిల్లా సరఫరాల అధికారిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నాణ్యత నియంత్రణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిలో హార్డ్‌నెస్, రసాయన పరామితులను నిరంతరం పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నియమితంగా తనిఖీలు చేయకపోతే మెంబ్రేన్‌లలో బ్యాక్టీరియా పెరిగి నీరు అనారోగ్యకరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్మాణ పనులు ప్రభుత్వ విభాగం చేపడుతుందే గానీ నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలదేనని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు లేదా జిల్లా పరిషత్‌లు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. అవసరమైతే ఉన్నత స్థాయి సంస్థలు బాధ్యత తీసుకోవాలన్నారు. డోన్ వాటర్ గ్రిడ్‌ను రూ. 450 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనంగా నంద్యాల జిల్లాలో మరో ఐదు వాటర్ గ్రిడ్‌ల కోసం సుమారు రూ. 2,500 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్ పరిశీలన పూర్తై, మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొత్తపల్లె మండలంలోని బావాపురం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు చేసిన విజ్ఞప్తిని గమనించి, గతంలో నిలిచిపోయిన పనులను సమీక్షించి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి సరఫరా కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే సభ్యుల సూచనలు కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాణ్యం మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామంలో పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.4 లక్షలు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్‌ను కోరారు. అదేవిధంగా గడివేముల మండలంలోని పైబొగుల గ్రామంలో బోర్ తవ్వకం, పైప్‌లైన్ ఏర్పాటుకు సుమారు రూ.5 లక్షలు అవసరమని తెలిపారు. అలాగే అదే మండలంలోని వాల్మీకి నగర్‌లోని వాల్మీకి గేరి, బోయ గేరి ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున అక్కడి పనుల కోసం మరో రూ.4 లక్షలు కేటాయించాలని కోరారు. ఇక అలగనూరు రిజర్వాయర్ కట్ట 2021లో తెగిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లోనే మరమ్మత్తులు చేపట్టి ఉంటే సుమారు రూ.3 కోట్లతో పనులు పూర్తయ్యేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే వరదల ప్రభావంతో నష్టం మరింత పెరగడంతో ప్రస్తుతం మరమ్మత్తుల ఖర్చు సుమారు రూ.36 కోట్లకు చేరిందని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ మొత్తాన్ని కేటాయించిందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు సాగునీటి శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేసినట్లు వెల్లడించారు.

# దాహార్తి తీరాలి.. అభివృద్ధి పరుగులు పెట్టాలి: జడ్పీ వేదికగా ఉమ్మడి జిల్లాల కార్యచరణ









**మొదటి పేజీ తరువాయి...**

యుద్ధ ప్రాతిపదికన 'జల' సంరక్షణ! సమావేశంలో చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ.. పదుల సంఖ్యలో ఉన్న సుజల స్రవంతి మదర్ ప్లాంట్లు నిర్వహణ లేక మూలన పడటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ప్లాంట్లు ఎందుకు పనిచేయడం లేదు?" అని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని నిలదీశారు. వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులతో చేతి పంపుల మరమ్మతులు చేపట్టాలని, పది రోజుల్లోగా ప్లాంట్ల స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. నాడు నిర్లక్ష్యం.. నేడు నిర్మాణం: అలగనూరు గండికి రూ. 36 కోట్లు! పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, ప్రస్తుత ప్రభుత్వ చిత్తశుద్ధిని వివరించారు. గతంలో రూ. 3 కోట్లతో పూర్తి కావాల్సిన అలగనూరు రిజర్వాయర్ గండి పనులు, నాటి నిర్లక్ష్యం వల్ల నేడు రూ. 36 కోట్లకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ నిధులను మంజూరు చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. తన నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. వాటర్ గ్రిడ్లతో తాగునీటి విప్లవం: కలెక్టర్ల వివరణ కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు డా. ఏ.సిరి, రాజకుమారి గణియా ఉమ్మడి కార్యాచరణను వివరించారు. నీటి నిల్వ: సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో 70% నీరు ఉందని, ఏప్రిల్ రెండో వారం నుండి మళ్ళీ తుంగభద్ర నీటిని విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. మెగా ప్రాజెక్ట్: నంద్యాల జిల్లాలో శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం రూ. 2,500 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. రేషన్ కార్డులు: డోన్ ప్రాంతంలో రేషన్ కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల పేరుతో 'నాణ్యత'ను తాకట్టు పెట్టొద్దు! కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టెండర్ల ప్రక్రియలో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపారు. 40-50 శాతం తక్కువకు టెండర్లు వేసే వారి వల్ల పనుల నాణ్యత దెబ్బతింటుందని, అలాంటి వారిపై నిఘా ఉంచాలని కోరారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల రిపేర్ల దృష్ట్యా తాగునీటి విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవించారు. బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్: జిల్లా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేయాలని సమావేశం తీర్మానించింది.

# వేసవి సవాళ్లపై జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమరశంఖం









-తాగునీరు, విద్య, బడ్జెట్ అంశాలపై సుదీర్ఘ చర్చ.. రూ. 2,500 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదనలు

-పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు: కలెక్టర్ల హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఖచ్చితంగా, ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ సమావేశం ప్రాధాన్యతను చాటిచెబుతూ, పత్రికా పాఠకులను ఆకట్టుకునేలా మరింత పదునైన శీర్షికలతో, సమగ్రమైన విశ్లేషణతో కూడిన వార్తా కథనం ఇక్కడ ఉంది: దాహార్తి తీరాలి.. అభివృద్ధి పరుగులు పెట్టాలి: జడ్పీ వేదికగా ఉమ్మడి జిల్లాల కార్యచరణ! ఉమ్మడి కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారింది. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ భేటీలో తాగునీటి ఎద్దడి నివారణే ప్రధాన అజెండాగా సాగింది. వేసవి పొడసూపుతున్న తరుణంలో “చుక్క నీటి కోసం సామాన్యుడు రోడ్డెక్కకూడదు“ అనే స్పష్టమైన సంకేతాన్ని చైర్మన్ అధికారులకు పంపారు. యుద్ధ ప్రాతిపదికన 'జల' సంరక్షణ! సమావేశంలో చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ.. పదుల సంఖ్యలో ఉన్న సుజల స్రవంతి మదర్ ప్లాంట్లు నిర్వహణ లేక మూలన పడటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ప్లాంట్లు ఎందుకు పనిచేయడం లేదు?“ అని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని నిలదీశారు. వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులతో చేతి పంపుల మరమ్మతులు చేపట్టాలని, పది రోజుల్లోగా ప్లాంట్ల స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. నాడు నిర్లక్ష్యం.. నేడు నిర్మాణం: అలగనూరు గండికి రూ. 36 కోట్లు! పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, ప్రస్తుత ప్రభుత్వ చిత్తశుద్ధిని వివరించారు. గతంలో రూ. 3 కోట్లతో పూర్తి కావాల్సిన అలగనూరు రిజర్వాయర్ గండి పనులు, నాటి నిర్లక్ష్యం వల్ల నేడు రూ. 36 కోట్లకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ నిధులను మంజూరు చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. తన నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. వాటర్ గ్రిడ్లతో తాగునీటి విప్లవం: కలెక్టర్ల వివరణ కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు డా. ఏ.సిరి, రాజకుమారి గణియా ఉమ్మడి కార్యాచరణను వివరించారు. నీటి నిల్వ: సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో 70% నీరు ఉందని, ఏప్రిల్ రెండో వారం నుండి మళ్ళీ తుంగభద్ర నీటిని విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. మెగా ప్రాజెక్ట్: నంద్యాల జిల్లాలో శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం రూ. 2,500 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. రేషన్ కార్డులు: డోన్ ప్రాంతంలో రేషన్ కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల పేరుతో 'నాణ్యత'ను తాకట్టు పెట్టొద్దు! కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టెండర్ల ప్రక్రియలో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపారు. 40-50 శాతం తక్కువకు టెండర్లు వేసే వారి వల్ల పనుల నాణ్యత దెబ్బతింటుందని, అలాంటి వారిపై నిఘా ఉంచాలని కోరారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల రిపేర్ల దృష్ట్యా తాగునీటి విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవించారు. బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్: జిల్లా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేయాలని సమావేశం తీర్మానించింది.

# రాయలసీమ విద్యా రంగంలో సరికొత్త మైలురాయి









అంతర్జాతీయ ప్రమాణాలతో 'శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్' ప్రారంభం.

24వ వార్షికోత్సవం 'ప్రవాహ్' వేడుకల్లో భాగంగా నూతన క్యాంపస్ ప్రారంభోత్సవం.

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.

15 ఏళ్ల కల సాకారమైంది డా. పి. దస్తగిరి రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా విద్యా చైతన్యానికి మారుపేరుగా నిలిచిన శ్రీ గురురాఘవేంద్ర విద్యాసంస్థల ప్రస్థానంలో మరో సువర్ణ అధ్యాయం మొదలైంది. గోస్పాడు మండలం బాబానగర్ వద్ద సుమారు 18 ఎకరాల సువిశాల ప్రాంగణంలో, అత్యాధునిక వసతులతో నిర్మించిన “శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్” ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. శ్రీ గురురాజా కాన్సెప్ట్ స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు 'ప్రవాహ్' సందర్భంగా ఈ నూతన అంతర్జాతీయ పాఠశాల ప్రాంగణాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వేడుకలో గౌరవ అతిథులుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణా రెడ్డి, డాక్టర్ రవికృష్ణ, షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అతిథులకు విద్యార్థినులు పూర్ణకుంభంతో, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే తన 15 ఏళ్ల కల నేడు సాకారమైందని తెలిపారు. అమెరికా, దుబాయ్, సింగపూర్ వంటి దేశాల్లోని విద్యా విధానాలను అధ్యయనం చేసి, అక్కడి ప్రమాణాలను మన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. తన కుమారులు షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డిల పర్యవేక్షణలో ఈ ప్రాంగణం రూపుదిద్దుకుందని, ప్రస్తుతం 0 నుండి 8వ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇంటర్ వరకు విస్తరిస్తామని వెల్లడించారు. ఎన్జీఓ కాలనీలోని శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ మరియు గురు రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ యధావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంత విద్యా చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. నంద్యాల ఖ్యాతి “ఒకప్పుడు కేవలం వ్యాపారానికి పరిమితమైన నంద్యాల, నేడు డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి గారి కృషితో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలోనూ, విద్యా రంగంలోనూ ఒక బ్రాండ్‌గా మారిపోయిందని . ఇక్కడ చదివిన విద్యార్థులు దాదాపు 43 వేల ఉద్యోగాలు సాధించి దేశంలోని అన్ని బ్యాంకుల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. “రాయలసీమ విద్యార్థులు క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, బాబానగర్ వంటి గ్రామీణ ప్రాంతంలో 18 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి వసతులతో పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయని అన్నారు . కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇక్కడ క్రీడా సౌకర్యాలు, ఆధునిక బోధన అందించడం గొప్ప విషయం అన్నారు. “విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలపై దస్తగిరి రెడ్డి చూపే శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని . ఇలాంటి విద్యాసంస్థలు మరిన్ని రావాలని, ప్రభుత్వ పరంగా కూడా విద్యా రంగానికి



అన్ని విధాలా సహకారం ఉంటుందని“ మంత్రి ఫరూక్ తెలిపారు. అనంతరం షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'శివ.. శివ.. శంకర..' అనే నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను, క్రమశిక్షణను చూసి తల్లిదండ్రులు, అతిథులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షేక్ కౌసియా పార్థివ దేహానికి నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు వడ్డేమాన్ గోపాల్.

గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం.



ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నియోజకవర్గం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని విక్టరీ పేట చౌకిమాట్టం కొట్టాల చెందిన షేక్ గౌసియా గత ఎనిమిది రోజులుగా కర్నూల్ ప్రైవేట్ హాస్పటల్ అనారోగ్యంతో మరణించడం జరిగింది మట్టి ఖర్చులకు గాను గుడిసే ఆదే కృష్ణమ్మ సేవా సమితి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్ టిడిపి వార్డు ఉపాధ్యక్షులు నరసింహ స్టోర్ డీలర్ లక్ష్మీనారాయణ పూలమాలతో శ్రద్ధాంజలి గటించారు కృష్ణమ్మ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా ఉంటుందని అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ సలీం భాష కుటుంబానికి గుడిసే ఆది కృష్ణమ్మ సేవా సమితి అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా,బోయ విజయ్ కుమార్, కురువ గోపాల్, మధు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## పట్టాభిరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహణ



కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ :-

కొలిమిగుండ్ల మండల పరిధిలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. వేద పండితుల,మంత్రోచ్చారణలతో యాగశాలలో ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్ణీత ముహూర్తంలో విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఇటిక్యాల బాలిరెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి కావడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులతో గ్రామంలో ఐక్యత, శాంతి, సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రాణ ప్రతిష్ట అనంతరం విశాలమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కమిటీ సభ్యులు సేవాభావంతో పాల్గొని భక్తులకు భోజనాన్ని వడ్డించారు. వాలంటీర్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. మొత్తం వేడుక భక్తి పరవశంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో అంగరంగ వైభవంగా ముగిసింది.

## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి డిఎస్పి



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డిఎస్పి ఆర్.గోవిందరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసు అధికారులు, మహిళలు, మహిళా పోలీసులు ర్యాలీ నిర్వహించారు. కోట జంక్షన్ నుండి మూడు లాంతర్ల వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి గోవిందరావు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోను అగ్ర స్థానం సాధించాలన్నారు. మహిళా సాధికారతకు జిల్లా పోలీసుశాఖ కట్టుబడి ఉందని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. మహిళల రక్షణకు, బాలల రక్షణకు జిల్లా పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని, వారికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించవచ్చునని తెలిపారు. మహిళల రక్షణకు పోలీసుశాఖ చేవడుతున్న సేవలు పట్ల ప్రజలకు నిత్యం అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## కొప్పుల ప్రసాద్ కు “కళా తరంగ విశిష్ట పురస్కారం“



**కర్నూలు ప్రతినిధి. మార్చి 01 (పల్లె వెలుగు):**

శ్రీ రంగ మాధురి కళాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ హార్మోనిస్ట్ మరియు కందుకూరి విశిష్ట సేవా పురస్కార గ్రహీత స్వర్గీయ దాసరి రంగముని సంస్మరణ సభ ఆదివారం నాడు సి క్యాంప్‌లోని టి.జి.వి. కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది.కార్యక్రమానికి కళారత్న పత్తి ఓబులయ్య (అధ్యక్షులు, టి.జి.వి. కళాక్షేత్రం) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మిడుతూరు పి. దశరథ రామయ్య, డా!! హరికిషన్ పాల్గొని, రంగముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రంగముని గారు కళా రంగానికి అందించిన సేవలను, వారి వ్యక్తిత్వాన్ని కొనియాడారు. అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి “కళా తరంగ విశిష్ట పురస్కారాలు“ అందజేశారు. సాహిత్య రంగానికి కాను నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాదు ఎంపిక చేసి ఘనంగా సత్కరించడం జరిగింది సాంస్కృతిక ప్రదర్శనలు,కార్యక్రమంలో భాగంగా యుగంధర్ బాబా యాదవ్ బృందం నిర్వహించిన ఆధ్యాత్మిక భజన కీర్తనలు అలరించాయి. అలాగే, చిన్నారులచే ప్రదర్శించబడిన సంగీత, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వహణను దాసరి వెంకట రమణ పర్యవేక్షించారు.కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు,శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర నీలం వేంకటేశ్వర్లు రఫీ తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.

## ఎస్ఐఆర్‌కు ప్రజల సహకారం కీలకం

**కర్నూలు ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, ప్రజల పాత్రే కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ఏ.క్యాంపు మోంటెస్సోరి స్కూల్, కలెక్టరేట్ వెనుక ఇందిరా గాంధీ స్మారక మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుకు విలువ పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన యువత తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పేర్లలో పొరపాట్లు ఉంటే సవరణ చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. చిరునామా మారిన వారు, కొత్తగా నివాసం ఏర్పరచుకున్న వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా శుద్ధి ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణమూర్తి, సూపరింటెండెంట్లు మంజూర్ బాషా, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ దాడిలో గాయపడ్డ యువకుడు దిలీప్ మృతి గంగన్నపల్లె హరిజవాడలో విషాదం



**కాశినాయన మార్చి 01 (పల్లె వెలుగు)**

:కాశినాయన మండలం గంగన్నపల్లె హరిజవాడకు చెందిన కందుల దిలీప్ (24) అనే యువకుడిపై గత ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి దిలీప్ తుది శ్వాస విడిచాడు. చిన్న వయసులోనే దిలీప్ మృతి చెందడంతో అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు పాల్పడిన నేరస్తులు ఎవరు అన్నది ఇంకా తెలియరాలేదు. దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుద్యోగుల ఉపాధి కోసం ఆదోని జిల్లా ప్రకటించాలి

**ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ కరపత్రాలు విడుదల.**





**ఆదోని (పల్లె వెలుగు):**

106వ రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలియజేసిన రామాంజనేయులు హైకోర్టు అడ్వకేట్, ప్రకాష్ ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూళ్యం యల్లప్ప, వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రము వచ్చినప్పటినుండి కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో, రోడ్డు విస్తీర్ణంలోనూ, విద్యలోనూ వైద్యంలోనూ, ఉపాధిలోను అభివృద్ధికి నోచుకోలేనటువంటి ప్రాంతంగా మిగిలిపోయినది. బడా బాబుల కనసన్నుల్లో అభివృద్ధి కుంటుపడినది. ఆంధ్రప్రదేశ్లోనే విద్యాపరంగా చూసుకున్నట్లయితే అత్యల్ప అక్షరాస్యత కలిగినటువంటి ప్రాంతం ఏదైనా ఉందంటే అది కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని కోసిగి మండలం. వైద్య పరంగా చూసుకున్నట్లయితే యాక్సిడెంట్స్ అయి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే కనీసం కాలు విరిగితే ఆపరేషన్ చేయడానికి కూడా సరైన సౌకర్యాలు లేనటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. కార్మికులు దోపిడీ నుండి విముక్తి పొందాలంటే ఆదోని జిల్లా కావాలి. కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి నీటి ప్రాజెక్టులు శంకుస్థాపన బోర్డులకే పరిమితమైనవి.కానీ నిర్మాణానికి నోచుకోలేనీ ప్రాంతంగా మిగిలిపోయింది.ఆదోని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి స్థలం కూడా కేటాయించలేదు మరియు ఏడెడ్ ఆర్ట్స్ కాలేజీ నందు ఉన్నటువంటి పీజీ సెంటర్ను కూడా మూసివేశారు. సామాన్య ప్రజల యొక్క పిల్లలకి ఉన్నత విద్యను దూరం చేసే ఈ బడా రాజకీయ నాయకుల వల్ల ఆదోని ప్రాంతం అధోగతి పాలవుతున్నది అందుకే ఆదోని జిల్లా కావాలి. 106వ రోజు రిలే నిరాహార దీక్షకు వచ్చినటువంటి హైకోర్టు అడ్వకేట్ డీ.రామాంజనేయులు, ప్రకాష్ ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూళ్యం యల్లప్ప సంఘీభావం తెలపడం జరిగింది. ఈరోజు ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పగడాల కోదండ, వైపి నాగరాజు, బండారి హనుమంతు, గంగపుత్ర ప్రకాష్, వాల్మీకి రామకృష్ణ,దాసరి నరేష్, రామలింగయ్య ఆధ్వర్యంలో 106వ రోజు రిలే నిరాహార దీక్షలో సుభాష్ చంద్రబోస్, అలిగేరి రామాంజనేయులు, బూదెప్ప, గుమ్మాల బాలస్వామి, దాసరి గోవిందు లు కూర్చొని దీక్షకు మద్దతు తెలపడం జరిగింది .ఆదోని జిల్లా సాధించేంతవరకు ఈ రిలే నిరాహార దీక్షను కొనసాగించాలని కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్ష ఆది నెరవేరేంతవరకు దీక్ష విరమింప చేయకూడదని కోరుకుంటూ ఈ ఉద్యమానికి మద్దతు నియోజకవర్పాలని ప్రజలందరినీ కోరుకుంటున్నాం.

# నకిలి షాపింగ్ వెబ్‌సైట్లతో మోసపోవద్దు

**సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఇటీవల కాలంలో ఆన్లైన్ షాపింగ్ పేరుతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసం చేసే సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రసిద్ధి చెందిన కంపెనీల పేర్లతో పోలి ఉండే వెబ్‌సైట్లు రూపొందించి, భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లు, తక్కువ ధరలకు ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, గృహోపకరణాలు అందిస్తామని ప్రచారం చేస్తున్నారు. ఆ వెబ్‌సైట్ల ద్వారా ముందస్తు చెల్లింపులు తీసుకుని తర్వాత వస్తువులు పంపకుండా మోసం చేస్తున్నట్లు గుర్తించారు.కర్నూలు ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అధికారిక వెబ్‌సైట్లలో మాత్రమే కొనుగోళ్లు చేయాలి. వెబ్‌సైట్ సరిగా ఉందో లేదో పరిశీలించాలి. అతి తక్కువ ధరలకు వస్తువులు అందిస్తామని చెప్పే ప్రకటనలను నమ్మకండి. ఆధార్, బ్యాంక్ వివరాలు, కార్డ్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండాలి.సాధ్యమైనంత వరకు “క్యాష్ ఆన్ డెలివరీ” ఎంపికను ఉపయోగించాలి. ఆన్లైన్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి లేదా కేంద్ర ప్రభుత్వ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని కోరారు. వెంటనే ఫిర్యాదు చేస్తే



మోసపోయిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను అరికట్టగలమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతత వాతావరణంలో స్వామి ఉత్సవాలు జరుపుకోవాలి

## ఎస్సై వేణుగోపాల్ రాజు

**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 1**

పోలకల్ గ్రామంలో జరగనున్న చెన్నసోమేశ్వర స్వామి ఆలయం ఉత్సవాల సందర్భంగా పటాకులు, పేలుడు పదార్థాలతో ఆడవద్దు పోలకల్ గ్రామంలో జరగనున్న చెన్నసోమేశ్వర స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని, ప్రజల భద్రత దృష్ట్యా పటాకులు, దేశీయంగా తయారు చేసిన పేలుడు పదార్థాలు (సుడిగుండాలు, బాంబులు తదితరాలు) తయారు చేయడం, విక్రయించడం, వాడడం పూర్తిగా నిషేధించబడినదని ఆయన ప్రజలకు తెలియజేశారు ఇటీవల వేటపాలెం లో జరిగిన ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉన్నందున, గ్రామ ప్రజలు, యువత, చిన్నారులు అత్యంత జాగ్రత్త వహించాలని కోరడమైనది.ప్రత్యేకంగా, ఉత్సవాల సమయంలో పిల్లలను పర్యవేక్షించకుండా పటాకులు లేదా పేలుడు పదార్థాలతో ఆట ఆడనివ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అక్రమంగా పేలుడు పదార్థాలను నిల్వ చేయడం, తయారు చేయడం లేదా విక్రయించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరడమైనది.ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేయడమైనది.గ్రామ



ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా, భద్రంగా నిర్వహించుకుందాంమని ఎస్సై వేణుగోపాల్ రాజు ప్రజలకు తెలియ చెప్పారు.

# శ్రీధర్ రెడ్డి కుమారుడు నామకరణ కార్యక్రమంలో

**బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠ**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి1**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆహ్వానం మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త,మాజీ కర్నూల్ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక భర్త, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ఎమ్మిగనూరు పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఇటీవల శ్రీధర్ రెడ్డి కుమారుడి నామకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిన విషయం తెలిసిందే. ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ఆశీర్వదిస్తూ, తల్లిదండ్రులకు హృదయపూర్వక శు





భాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప పార్టీ సీనియర్ నాయకులు కేఆర్ రామ్ కోటేశ్వర్ రెడ్డి , నందవరం మండల కన్వీనర్ జే. శివారెడ్డి గౌడ్ , జిల్లా మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి బాబా ఖాన్ , జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ గారు, మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధు బాబు , మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు , ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి , ఇబ్రహీం తిమ్మాపురం మాజీ విద్యా కమిటీ చైర్మన్ వీరాంజనేయులు , బనవాసి ఫారం మాజీ బూత్ కన్వీనర్ రాజ్ కుమార్ , మాచ్ మాన్ దొడ్డి పోస్ట్ శ్రీనివాసులు , కపిటి శ్రీనివాసులు , కపిటి తిరుపతయ్య , కోటేకల్ పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రంగాన్ని భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

**అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగులకు బాసటగా కూటమి ప్రభుత్వం**

**వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి, మార్చి01. పల్లె వెలుగు:** రాష్ట్ర ఆర్థిక రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా దివాలా తీయించి, భ్రష్టు పట్టించిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో వారు చేసిన అప్పులకు, ప్రస్తుతం వస్తున్న రాష్ట్ర ఆదాయంతో పాటు అదనంగా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉన్నదని ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటన లో మంత్రి ఫరూక్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్ వాడీల వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్ వాడీ కేంద్రాల మౌళిక సదుపాయాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

ఆలస్యంగా జీతాల చెల్లింపుకు శాశ్వత చెక్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి ఫరూక్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సులభతరంగా, సాంకేతికతను అందిపుచ్చుకొని సేవలందించేందుకు వీలుగా 58,204 మంది అంగన్ వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడానికి 5జి సేవలతో సిబ్బంది విస్తృత సేవలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు చేస్తున్న కృషికి నిదర్శనంగా పేర్కొనవచ్చని అన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 బడ్జెట్ లోనే రూ. 20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్ వాడీలకు అండగా నిలిచిన ఘనత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అంగన్ వాడీలలో సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా అన్ని చర్యలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్ వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా ఉన్నతీకరించిందని అన్నారు. దీంతో మినీ అంగన్ వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాల చెల్లింపులతోపాటు, కొత్తగా 5,000 మంది అంగన్ వాడీ సహాయకులను ప్రభుత్వం నియమించనున్నదని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అంగన్ వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గత ప్రభుత్వ విధ్వంసపాలన కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా ప్రజలందరి మన్ననలు పొందుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్లిందన్నారు. చేసిన తప్పులను, పాపాలను కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వ పాలకులందరూ కూటమి ప్రభుత్వాన్ని, కూటమి నాయకులను టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పిస్తుండడం చూసి రాష్ట్ర ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# గురుకుల పరీక్షా కేంద్రం వద్ద నరకం: నీడ లేక.. నీరు దొరక్క అల్లాడిన తల్లిదండ్రులు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అధికారుల నిర్లక్ష్యం.. ప్రణాళికా లోపం వెరసి ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షా కేంద్రం ఆదివారం నాడు తల్లిదండ్రుల పాలిట నరకప్రాయంగా మారింది. కర్నూలు జిల్లా కల్లూరు మండలం జగన్నాథం గట్టు ప్రాంతంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు కనీస సౌకర్యాలు లేక విలవిలలాడారు. ఎడారిని తలపించిన పరీక్షా కేంద్రం అడవి మరియు కొండ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల వద్ద కనీసం నిలబడటానికి నీడ గానీ, గొంతు తడుపుకోవడానికి గుక్కెడు మంచినీళ్లు గానీ లేకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. ఉదయం నుంచే తమ పిల్లలను పరీక్షకు తీసుకువచ్చిన వందలాది మంది తల్లిదండ్రులు భగభగ మండుతున్న ఎండలో చెట్ల కింద, రాళ్లపై కూర్చుని నరకయాతన అనుభవించారు. దాహార్తితో అలమటించిన జనం ముఖ్యంగా చిన్న పిల్లలను చంకన వేసుకుని వచ్చిన తల్లుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎండ తీవ్రతకు తోడు తాగడానికి నీరు కూడా అందుబాటులో లేకపోవడంతో "నీటి కోసం" వారు పడిన ఆవేదన వర్ణనాతీతం. ఇంత పెద్ద ఎత్తున పరీక్ష జరుగుతున్నప్పుడు కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై తల్లిదండ్రులు నిప్పులు చెరుగుతున్నారు. "పరీక్ష రాసే పిల్లలకే కాదు.. బయట వేచి ఉండే తల్లిదండ్రులకూ కనీస మర్యాద ఇవ్వరా? గొంతు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు" అని ఒక బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులారా.. కళ్లు తెరవండి! జిల్లా యంత్రాంగం, గురుకుల పాఠశాల అధికారులు కేవలం పరీక్ష నిర్వహణపైనే దృష్టి పెట్టి, అక్కడికి వచ్చే వారి ప్రాథమిక అవసరాలను గాలికొదిలేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, భవిష్యత్తులో జరిగే పరీక్షా కేంద్రాల వద్ద నీడ, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# నేరచరిత్రకి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు





**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా

**బోయ భీమయ్య ఎన్నిక పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం**





**నందవరం పల్లె వెలుగు మార్చి01**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశానుసారం కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బిఎన్ ఈరన్న,కర్నూల్ జిల్లా బిజెపి జనతా వారధి కో కన్వీనర్ గురురాజ్ దేశాయి,నందవరం మండల బిజెపి అధ్యక్షులు మఠం రాజశేఖర్ స్వామి ఆధ్వర్యంలో వివిధ మోర్చాల అధ్యక్షులను నియమించారు. మిగిలిన మోర్చాల అధ్యక్షులును త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. నందవరం మండలం బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా హాలహర్వి బోయ భీమయ్య ని ఎన్నుకున్నారు. నందవరం మండలం బిజెపి మైనారిటీ అధ్యక్షులుగా నాగలదిన్నె ఎస్ మహబూబ్ బాష ని నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం... దిశానిర్దేశం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై మంత్రి ఫరూక్ కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలను చేరవేయడంలో కార్యకర్తలు వారధిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, నిరంతరం ప్రజల చెంత ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నంద్యాల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ నేత మద్దూరు సుబ్బరాయుడు నూతన గృహప్రవేశం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**బద్వేల్ మార్చి 1 (పల్లె వెలుగు )**

అట్లూరు మండలం తంబల్లగొంది గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ మద్దూరు సుబ్బరాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని, సుబ్బరాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆశీర్వాదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన గృహంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సుబ్బరాయుడు సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముడుమాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ యల్లమ్మతో పాటు శివారెడ్డి, గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, గంగయ్య, నరసింహారెడ్డి, బయపురెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదు కూటమి ప్రభుత్వంపై పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శ



**పోరుమామిళ్ల మార్చి 01.(పల్లె వెలుగు)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పెన్షన్లను రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 లక్షలకుపైగా తొలగించారని ఆయన ఆరోపించారు. అప్పట్లో ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా వాలంటీర్లు ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడమే కాకుండా అధికార పార్టీ నాయకులను రంగంలోకి దించి, మీడియా కవరేజ్ కోసం వారి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని విమర్శించారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదీనే ఒకరోజు ముందుగా పెన్షన్లు ఇచ్చి, దానిని పెద్ద ఘనకార్యంలా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారని, అది బోగస్ హామీగానే మిగిలిపోయిందని అన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా 60 సంవత్సరాలు దాటిన అర్హులైన వారు లక్షల సంఖ్యలో దరఖాస్తులు చేసినా ఇప్పటివరకు ఒక్కరికీ కూడా కొత్తగా పెన్షన్ మంజూరు చేయలేదని తెలిపారు. 4000 రూపాయలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటూ, ఉన్న పెన్షన్లను తొలగించడం, కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.

## శివ లీలలు ఎంతో మధురం



**మహానంది, పల్లె వెలుగు**

శివలీలలు ఎంతో మధురం అని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వారాహీ పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతీస్వామీజీ పేర్కొన్నారు. ఆదివారం మహానంది పుణ్యక్షేత్రంలోని కళావేదికపైన 'శ్రీశివలీలా విలాసం' పై ప్రవచనం చేశారు. ముందుగా మహానంది దేవస్థానం తరపున ఆలయ పర్యవేక్షకులు నీలకంఠేశ్వర రాజు వారాహీ పీఠాధిపతిని ఘనంగా సత్కరించారు.ఆయన మాట్లాడుతూ.. శివయ్య విలాసాన్ని భక్తితో, తన్మయత్వంతో తనివితీరా చూసినప్పుడే మనిషి జీవితానికి అర్థం, పుణ్యప్రాప్తి లభిస్తుందన్నారు. మానవ జీవితాన్ని సార్థకం చేసుకునేందుకు నాలుగు రకాల స్థితులను ఏర్పరిచిందని భారతీయ ధార్మికతని, వాటినే చతుర్విధ ఆశ్రమాలు అంటారన్నారు. ధర్మాధర్మాలు తెలిసిన వ్యక్తి సామాన్యుడైనా పూజనీయుడేనన్నారు. మంచి పనులు చేయడానికే భగవంతుడు మనల్ని పుట్టించినట్లు భావించాలని తెలిపారు. లోభం అనే హీనగుణం ఉన్నవారు దేన్నీ తృప్తిగా అనుభవించలేరన్నారని చెప్పారు..

# జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలల్లో ఇన్నోవేషన్ అవగాహన కార్యక్రమం









**నంద్యాల ప్రతినిధి. మార్చి 01 (పల్లె వెలుగు ):**

జాతీయ సైన్స్ డే సందర్భంగా శాంతిరం ఇంజినీరింగ్ కళాశాల ఈ-సెల్ విద్యార్థులు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం భవిష్యత్తు భారత నిర్మాణానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. "ఇన్నోవేషన్ అనేది పెద్ద నగరాల్లో లేదా ల్యాబ్‌లలో మాత్రమే పుట్టేది కాదు, గ్రామ పాఠశాలల్లో కూడా గొప్ప ఆలోచనలు పుడతాయి" అని ఆయన అన్నారు.విద్యార్థులు సమస్యలను గమనించి, వాటికి సరళమైన పరిష్కారాలను ఆలోచించే అలవాటు పెంచుకోవాలని సూచించారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. ఎన్. రమాదేవి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోనూ ఒక ఇన్నోవేటర్ దాగి ఉన్నాడని తెలిపారు. పరిశీలన, సృజనాత్మకత, ధైర్యం ఉంటే చిన్న ఆలోచన కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలపై ఆసక్తి పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాణ్యం మోడల్ స్కూల్, బండి ఆత్మకూరు మోడల్ స్కూల్, కొత్తపల్లి స్కూల్, తిమ్మాపురం మోడల్ స్కూల్, నెరవాడ గర్ల్స్ స్కూల్, నంద్యాల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, గోస్పాడు మోడల్ స్కూల్, సిర్వెల్ల మోడల్ స్కూల్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు "ఆవిష్కరణ అంటే సమస్యను గమనించడం, భిన్నంగా ఆలోచించడం, సరళమైన పరిష్కారం సృష్టించడం" అని వివరించారు. పెద్ద డబ్బు లేదా పెద్ద యంత్రాలు అవసరం లేదని, స్మార్ట్ థింకింగ్ ఉంటే చాలు అని తెలియజేశారు. వాటర్ ఫిల్టర్ బాటిల్, రేన్ కవర్ ఉన్న స్కూల్ బ్యాగ్, ఆటో వాటర్ ట్యాప్, పశువుల సేఫ్టీ రిఫ్లెక్టర్, బోర్వెల్ వాటర్ లెవల్ ఇండికేటర్ వంటి దైనందిన జీవిత ఉదాహరణలతో విద్యార్థులను ఆలోచింపజేశారు.మీ ఇంటి సమస్యలు, మీ గ్రామ సమస్యలు ఏమిటి?" అనే ప్రశ్నలతో వాటర్ వేజ్‌టేజ్, గార్బేజ్ ఓవర్‌ఫ్లో, విద్యుత్ సమస్యలు, భద్రత అంశాలపై చర్చించారు. "తరగతి గదుల్లోనే ఆవిష్కరణలు ప్రారంభమవుతాయి" అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా పర్యవేక్షణలో , కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ల ఆదేశాల మేరకు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించామని కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మీడియా తో మాట్లాడుతూ...మార్చి 8 వ తేదిన జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా వారోత్సవాలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వం , పోలీసు యంత్రాంగం మహిళలకు, విద్యార్ధులకు, చిన్నారులకు సాధికారత కల్పించే ఉద్దేశ్యంతో మహిళా పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక వారం రోజుల పాటు విద్యార్ధులు, మహిళలతో కలిసి మహిళా సాధికారత, మహిళల భద్రత అంశాల పై అవగాహన ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, పెయింటింగ్, డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాస రచన పోటీలు, హెల్త్ క్యాంప్స్ , ఓపెన్ హౌస్ , సాంస్కృతి కార్యక్రమాలు, బ్యాండ్ షోలు నిర్వహిస్తామన్నారు. వ్యాస రచన, వక్తృత్వ విజేతలకు బహుమతులు పంపిణి చేస్తామన్నారు. మహిళలు, విద్యార్ధులు, చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత స్ధానాలను చేరుకోవాలన్నారు. మహిళల పట్టుదల, ఆత్మవిశ్వాసం సమాజ ప్రగతికి బలమైన పునాది అన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 , చైల్డ్ లైన్ 1098 , సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం ర్యాలీ కర్నూలు కొండారెడ్డి బురుజు నుండి ప్రారంభమై కోల్స్ కళాశాల మీదు గా పాత కంట్రోల్ రూం వరకు అక్కడి నుండి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం వరకు కొనసాగింది. ఆకతాయిల ఆట కట్టిస్తాం తిరుగుబోతుల తాట తీస్తాం, ఒంటిరిగా ప్రయాణిస్తున్నారా శక్తి యాప్ ఉపయోగించండి అనే స్లోగాన్స్ తో ప్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు మహిళా పియస్ సిఐలు రామయ్య నాయుడు, విజయలక్ష్మీ, కర్నూలు పట్టణ సిఐలు పార్ధసారథి, నాగరాజా రావు, మన్సురుద్దీన్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, శక్తి టీం మహిళా పోలీసులు, సచివాలయ పోలీసులు, శ్రీలక్ష్మీ, చైతన్య, కెవిఆర్ కళాశాల, సిరాక్ స్కూల్ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాపై అప్రమత్తత అవసరం



వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో అనారోగ్య పరిస్థితులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడిచిన వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజానీకం పలు రకాల అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కొంచెం కడుపు నొప్పితో, ఎక్కువ సార్లు విరోచనాలవుతూ బాధపడుతుంటే డయేరియా (అతిసారం) వ్యాధిగా చెప్పొచ్చు. ఈ విరోచనాలు ప్రధానంగా బాక్టీరియా, వైరస్‌ల ద్వారా సంక్రమిస్తాయి. ఇది శరీరానికి చాలా అసౌకర్యాన్ని, అననుకూలతను కల్గిస్తుంది. డయేరియాకు కారణమైన బ్యాక్టీరియా వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా మనం తీసుకొనే ఆహారం, తాగే నీరు ఉంటాయి. తగిన జాగ్రత్తలను తీసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే మనం తీసుకొన్న ఆహారం కడుపులో ఉన్న ప్రేగుల కదలికలపై తీవ్రమైన దుష్ప్రభావాన్ని కల్గిస్తాయి. అవసరమైన దానికన్నా ఎక్కువ ఆహారాన్ని తీసుకోవటం, కెఫీన్, ఆల్కహాల్ వంటి అసహనాన్ని వ్యక్తపరిచే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అతిసార వస్తుంది. ప్రేగుల్లో అసాధారణమైన కదలికల సమస్యలు వస్తుంటాయి. తరచుగా విరోచనాలు అవ్వటంతోపాటుగా కడుపులో బాధలు ఏర్పడటానికి అవకాశాలు ఉన్నాయి. డయేరియాతో బాధపడుతున్నప్పుడు, దాని తక్షణ చికిత్స కోసం మొదటిగా అందుబాటులో ఉన్న ఔషధాలను వాడాలి. ఆ తర్వాత డాక్టరును సంప్రదించటం మేలు. సాధారణంగా సీజన్ మారినప్పుడల్లా జ్వరం, దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ప్రస్తుతం గత పదిరోజులుగా అధిక వేడి వాతావరణం కన్పిస్తోంది. రాత్రిపూట చలిగాలులు విపరీతంగా ఉంటున్నాయి. ఉదయం పూట మంచి కూడా అధికంగానే ఉంటోంది. ఉదయం తొమ్మిదిగంటల తర్వాత ఎండ మొదలై సాయంత్రం వరకూ ఉంటోంది. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విపరీతంగా కాస్తున్న ఎండలతో బయట ప్రయాణాలు చేసేవారు చెమటతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రిళ్లు ఉక్కపోతతోనూ అవస్థలు పడుతున్నారు. పగటి ఎండ వాతావరణం నుంచి ఉపశమనం కోసం కొందరు శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు జ్యూసులు తాగుతున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన





**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో పండగల చేసుకోవాలి**

**అంబేద్కర్ అంటే దేశంలో రాజ్యాంగం రాసిన వ్యక్తి ఏకైక నాయకుడు డాక్టర్ అంబేద్కర్,**

**రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు నాయకులుగా ఎదుగుతున్నాం**

**మండల టిడిపి నాయకులు,**

**నందవరం పల్లె వెలుగు మార్చి1**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు కూటమి ప్రభుత్వ సభ్యులు మరియు ఎస్సీ సెల్ మండల కమిటీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయుచున్నాము. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు మన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండంగా నందవరం గ్రామం పల్లెనిద్ర చేపట్టినప్పుడు నందవరంలో ఉన్నటువంటి యువత మన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేయాలని అడగగా మా ప్రభుత్వం వచ్చిన పిమ్మట అంబేద్కర్ విగ్రహంనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ బీ వీ జయనాగేశ్వర్ రెడ్డి కి మండల తెలుగుదేశం పార్టీ తరపున మరియు గ్రామ మండల ఎస్సీ సెల్ తరపున అదే విధంగా గ్రామ కమిటీ తరపున మన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ కూటమి ప్రభుత్వ నాయకులకు మన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఖాసిం వలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, నాగరాజ్ గౌడ్, ఈసీ సెల్ అధ్యక్షులు దావీదు బిజెపి నాయకులు జనసేన నాయకులు ఎల్లప్ప, కనక వీదు రాజు, ఆమోస్, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలకు పొంగులేటి హామీ







**ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగాఉంటుంది.**

**పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన దళారుల నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేసి బాధితులకే ఇప్పిస్తాశీ..**

**ఈనెల 15వ తేదీలోగా నివాస స్థలాల పట్టాతోపాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం..**

**వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం**

**ఖమ్మం జిల్లా/ మార్చి 01/**

నగర శివార్లలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కూల్చివేతల కారణంగా ఇళ్లు కోల్పోయిన పేదలకు తెలంగాణా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక హామీ ఇచ్చారు. ఇక్కడ భూ ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అర్హులైన పేదలకు ఈనెల 15వ తేదీలోగా నివాస స్థలాల పట్టాతోపాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కింద రూ. 5.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేస్తామని ప్రకటించారు. అంతేగాక పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన దళారుల నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేసి బాధితులకే ఇప్పిస్తామని భరోసా కల్పించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారంఅందించాలన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారో, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించిన కేంద్ర బృందం సభ్యులు**



జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన నిమిత్తం కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు రెండు రోజుల పాటు పర్యటించారు. తుంగతుర్తి మండలం తుంగతుర్తి గొట్టిపర్తి గ్రామపంచాయతీల ఉపాధి హామీ పనులను, రికార్డులను పరిశీలించారు, నూతనకల్ మండలం దర్శించర్ల, సోమ్లా తండా గ్రామ పంచాయతీలను సందర్శించి ఉపాధి హామీ పనులను రికార్డులను పరిశీలించారు. అనంతరం శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సందర్శన వివరాలను ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అటువంటి వారికి కాకుండా మిగిలిన ఉపాధి హామీ పనులను, రికార్డులను పరిశీలించారు, నూతనకల్ మండలం దర్శించర్ల, సోమ్లా తండా గ్రామ పంచాయతీలను సందర్శించి ఉపాధి హామీ పనులను రికార్డులను పరిశీలించారు. అనంతరం శనివారం సమీకృత అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, కేంద్ర కమిటీ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్ర బృందం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దిల్ కుష్ మీనా, సంజయ్ పాండే, జాగృతి రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# మహానందీశ్వరునికి తులాభారం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో ఓ చిన్నారిని రూ. 3,280 ల నాణేలతో తులాభారం వేసి ఆ మొత్తాన్ని తల్లిదండ్రులు మహానందీశ్వరునికి సమర్పించారు. ఆదివారం మహానంది గ్రామానికి చెందిన భజంత్రి రామకృష్ణ కుటుంబ సభ్యులతో దైవదర్శనార్థం వచ్చారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం రామాలయంవద్ద ఉన్న తులా భారంలో నాణేలతో తూచి భక్తితో సమర్పించుకున్నారు.

# విత్తన పసుపు దగ్ధం రైతు ఆవేదన



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలోని పోలేరమ్మ ఆలయ పరిసరాల్లో నిల్వ ఉంచుకున్న విత్తనం పసుపు దగ్ధమైంది. గ్రామానికి చెందిన బోడెద్దుల ఆంజనేయులు పసుపు పంట సాగుకోసం విత్తనాన్ని దాచుకున్నారు. అయితే ఆదివారం ఉదయం 10.30 గంటల సమయంలో ఈ విత్తనం పసుపు కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా? ఎవరైన గుర్తుతెలియని దుండగుల పనా? అని గ్రామరైతులు ఆవేదనతో చర్చించుకోవడం జరిగింది. ఈ ఘటనలో రూ. 60 వేలు విలువ గల 6 క్వింటాళ్ల పసుపు దగ్ధ మైందని బాధిత రైతు తెలిపారు.

# లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులు

మార్చిలో అదనపు పని దినాలు .ఏప్రిల్ 1 నుంచి కొత్త పథకం అమలు. పనుల మంజూరుకు పంచాయతీలకు గ్రేడింగ్. ఇకెవైసి చేయించుకోని కూలీలు 64వేలకు పైమాటే..'ప్రజాశక్తి'తో డ్వామా పీడీ శారదాదేవి ముఖాముఖి.. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులు కల్పించామని డ్వామా పీడీ శారదాదేవి తెలిపారు. మార్చిలో లక్ష్యానికి మించి పనిదినాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఉపాధి పథకం పేరు వికసిత్ భారత్ జిఆర్ఎంజిగా మార్పు చేస్తూ అమల్లోకి వస్తుందని, అందులోని విధి విధానాలు ఇంకా రావాల్సివుందని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధి పనుల మంజూరుకు అక్కడి అవసరాలను బట్టి పంచాయతీలను నాలుగు గ్రేడులు విభజిస్తున్నామన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం ఎంపీపై విమర్శలు సరికాదు

**పసిపాప మరణాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్న ప్రతిపక్షాలు**

**తీవ్రంగా ఖండించిన జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య**



**వెల్దండ మార్చి 01 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర ఘటనలో పసిపాప మృతికి కారణాలు తెలుసుకోవడానికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ వేయడం జరిగింది. దీంతో వెల్దండ మండల బీఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసుకోకుండా శనివారం ఎంపీపై మతిభ్రమించిందనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పుల్లయ్య ఆదివారం మండలంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వాస్తవాలను తెలుసుకోకుండా పసిపాప మరణాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ మైలేజ్ కోసం వాడుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఓడిపోయి, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘోరపరాభావం ఎదుర్కొని ఓటమిని తట్టుకోలేక, కల్వకుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎవరో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల వెంకటేష్, జూపల్లి భాస్కరరావు వీరందరిలో నియోజకవర్గ ఇన్చార్జి ఎవరో తెలుసుకోలేక తికమకకు గురై మతిభ్రమించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని పుల్లయ్య తీవ్రంగా విమర్శించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వెల్దండ గర్ల్స్ హై స్కూల్ 2007-08 టెన్త్ బ్యాచ్**



**వెల్దండ మార్చి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆకృతి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో అలనాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. అనంతరం విద్యా నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఆ కాలం మాకు కేవలం విద్య నేర్పిన రోజులు మాత్రమే కాదు, గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల గౌరవం, విలువల పాటలు అందించిన బంగారు కాలమని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రాములు సార్, శ్రీదేవి, అనురాధ, తారక రామారావు, మరియు విద్యార్థులు సిర్సగండ్ల శేఖర్, విష్ణు, ఖాదర్, చిరంజీవి, గంగాపురం శేఖర్, రోహిత్, తిరుపతమ్మ, హాసియా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కంకర పరిచారు.. తారు మరిచారు

**ఆందోళన వ్యక్తం చేస్తున్న సక్రు నాయక్**



**వెల్దండ మార్చి 01 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల పరిధిలోని మఱ్ఱిగుంట తండాకు వెళ్లే దారిపై కంకర పరిచి తారు మరిచారని ఆ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సక్రు నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ రోడ్డుపై రాకపోకలకు గోల్లోనిపల్లి మఱ్ఱిగుంత తండా ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం, గత సంవత్సరంగా కంకర రోడ్డు లోని ప్రయాణం సాగించాల్సి వస్తుందని, ఇక ద్విచక్ర వాహనదారులు పడే బాధలు అన్నీ కావు. ప్రతిరోజు ఎవరో ఒకరు ద్విచక్ర వాహనం దారులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని సక్రు నాయక్ వాపోయారు. ఈ విషయాన్ని రోడ్డు కాంట్రాక్టర్ మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్, మరియు అధికారులు స్పందించి తారు వేయించి ప్రయాణం సౌకర్యవంతం చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.?

## గణితంతో గమ్మత్తులు

లలిత, కవిత 10వ తరగతి చదువు తున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వాళ్ల బహుమతి ఇవ్వాలని అను కున్నారు. 'పరీక్షలో నా కంటే నీకు ఎక్కువ మార్కులు వస్తే సెల్‌ఫోన్ కీప్యాడ్ పైన ఉన్న అంకెలు అన్నీ మొత్తం చేసి, వచ్చే విలువకు, సరిపోయే డబ్బులు నీకు ఇస్తాన'ని లలిత అంది. అప్పుడు కవిత కూడా 'నాకంటే, నీకు ఎక్కువ మార్కులు వస్తే నీకు కూడా చరవాణి పైన ఉన్న అంకెలు అన్నీ గుణించి వచ్చే విలువకు సరిపోయే డబ్బులు ఇస్తాన'ని చెప్పింది. అయితే 1) ఇద్దరులో ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తున్నారు? ఎంత? 2) ఎవరు తక్కువ డబ్బులు ఇస్తున్నారు.

# దేశ రక్షణ, విపత్తులో మరణించే వారికంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారే ఎక్కువ

**-జాగ్రత్తలు, రోడ్డు నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు**

**-ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలనేది లిఅరైవ్ అలైవ్ ఉద్దేశ్యం.**

**-పోలీస్ సామాజిక సేవగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరం: ఎస్పీ కె.నరసింహ**





**(పల్లె వెలుగు దినపత్రిక):**

రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసు డిజిపి ప్రారంభించిన ఆరవ్ అలైవ్ మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో రవి పంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పి నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చును అన్నారు, ప్రపంచవ్యాప్తంగా సగటున రోజుకి 3500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని భారత దేశంలో సమత్సర కాలంలో సుమారుగా 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని, తెలంగాణ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 7500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని తెలిపారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 278 మంది రోడ్డు ప్రమాదాలలో మరణించగా 2025 సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న పటిష్ట చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగామని 58 మరణాలు తగ్గించగలిగామని అన్నారు. డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయడంలేదని ఎస్పి అన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో పోలీసుల అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి స్థానిక లైన్స్ క్లబ్ డాక్టర్లు, గ్లోబల్ కంటి అస్పటల్ డాక్టర్ల సహకారంతో పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించాం అని తెలిపారు. రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించడం. రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకము, ప్రతి వహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నదిపితే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, మాజీ శాసనసభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దోసపాటి గోపాల్ , లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, పట్టణ సీఐ వెంకటయ్య, సిఐలు రాజశేఖర్, నరసింహారావు, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, డివిజన్ పరిధి ఎస్ఐ లు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు సంపత్, సతీష్ కుమార్, కంటి డాక్టర్లు రంజిత్ కుమార్, స్వాతి, గ్లోబల్ హాస్పటల్ యాజమాన్యం క్రాంతి, భిక్షపతి పోలీస్ అధికారులు,రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నదిపితే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో పోలీసుల అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి స్థానిక లైన్స్ క్లబ్ డాక్టర్లు, గ్లోబల్ కంటి అస్పటల్ డాక్టర్ల ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, మాజీ శాసనసభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దోసపాటి గోపాల్ , లయన్స్ క్లబ్ కార్యదర్శి సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను కుప్పకూల్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే: కేటీఆర్

**రెండు ఏళ్లలో అన్ని రంగాల్లో రాజధానికి దెబ్బ**

**అవినీతి, రియల్ ఎస్టేట్ రాజకీయాలే కారణమని ఆరోపణ**

**నగర సమస్యలపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం**

**(పల్లె వెలుగు దినపత్రిక):**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అధోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెట్టివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నగర ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన సాగుతోందని ఆరోపించారు. హైదరాబాద్ పార్టీ నేతలతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధానిలో పారిశుధ్యం నుంచి ప్రజా రవాణా వరకు అన్ని రంగాల్లో పరిస్థితి దిగజారిందని కేటీఆర్ అన్నారు. దోమల నివారణలో వైఫల్యం, కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దామని కేటీఆర్ గుర్తు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, మెరుగైన పారిశుధ్యం, ప్రజా రవాణా వంటి అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన నగర సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. రాబోయే



కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా పార్టీ కార్యకలాపాల సమన్వయానికి వివిధ బాధ్యతలను నేతలకు అప్పగించినట్లు వెల్లడించారు. నగర ప్రజల ఆకాంక్షలను పరిరక్షించేందుకు, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అన్ని విధాలా పోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# వెలుగుమట్ల భూదాన్ భూములపై ఘర్షణాత్మక పరిణామాలు

**ఇళ్ల కూల్చివేతపై ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం**

**పేదలపై దౌర్జన్యమా..? ప్రభుత్వంపై మండిపాటు**

**బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండ**

(పల్లె వెలుగు దినపత్రిక):

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్ల కూల్చివేత ఘటనపై రాజకీయ వేడి మరింత పెరిగింది. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకుని కూల్చివేసిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించి వారి ఆవేదనను తెలుసుకున్నారు. అధికారులు, పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని, తమ ఇళ్లలోని వంట సామాను సైతం తీసుకెళ్లారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. కొందరు బాధితులు ఆయన కాళ్లపై పడి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. భూదాన్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు విల్లాలు నిర్మించుకుని నివసిస్తున్నారని, కానీ పేదల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారని బాధితులు ప్రశ్నించారు. తమపై అమలు చేసిన నిబంధనలు వారికి వర్తించవా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన



ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సిసిఎల్ఏ ఆదేశాల పేరుతో యుద్ధభూమిని తలపించేలా ఇళ్లను కూల్చివేయడం మానవత్వ రాహిత్యమని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులను కూడా చూడకుండా డోజర్లతో ఇళ్లను తొక్కించారని, ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని అన్నారు. కోర్టులు ఎక్కడా ఇళ్లను కూల్చమని చెప్పలేదని, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించాయని తెలిపారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదని విమర్శించారు.

వెలుగుమట్ల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని, కానీ ఇప్పుడు వారి ఆశలు నెరవేరలేదని ఈటల పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి, వ్యవసాయ మంత్రి వంటి సీనియర్ మంత్రులు ఉన్నా ప్రజల బాధలు తీరలేదని అన్నారు. బాధితుల సమస్యలను ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో వచ్చిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. భూదాన్ భూములు పేదలకు ఇళ్లు, సాగు కోసం దానం చేసినవని, ఇవి ప్రభుత్వానికి జాగీర్ కాదని స్పష్టం చేశారు. పెద్దలు ఆక్రమించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. కూల్చివేసిన ప్రదేశంలోనే యుద్ధప్రాతిపదికన ఇళ్లు నిర్మించాలన్నారు. బాధితులు కోల్పోయిన సామాన్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అంబేద్కర్ భవనంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు బీజేపీ తరఫున భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులకు బీఆర్ఎస్ అండ

**కేటీఆర్ పిలుపుతో అంబేద్కర్ భవనంలో సహాయక చర్యలు**

**బాధితులకు భోజనం, మంచినీటి సదుపాయం**

**న్యాయం జరిగేంతవరకు సాయం: ఎంపీ రవిచంద్ర**



ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూ నిర్వాసితులకు బీఆర్ఎస్ కొండంత అండగా నిలిచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో బాధితుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం తక్షణ సహాయం అందించకపోవడంతో పార్టీ తరఫున సహాయక చర్యలు చేపట్టినట్లు నేతలు తెలిపారు. బాధితులకు భోజనాలు, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితుల పరిస్థితిని సమీక్షించి, వారి ఆవేదనలను తెలుసుకున్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేంతవరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఇథనాల్ 20 : ప్రజల జీవితాలతో చెలగాటమాడే పథకం

(పల్లె వెలుగు దినపత్రిక):

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో రెండు ఇథనాల్ పరిశ్రమలు స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ వస్తే సదరు స్థానిక ప్రజలకు క్యాన్సర్, శ్వాసకోశ చర్మవ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అనుమతులు లేవని, ఈ పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, పర్యావరణం పూర్తిగా దెబ్బ తింటుందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటికి తోడు ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. నీటి వినియోగం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 'మాకు పరిశ్రమలు కావాలి కానీడకాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాత్రం వద్దు' అంటూ నినాదాలు చేశారు. ప్రజలకు మద్దతుగా నిలబడటానికి వచ్చిన వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు నిర్బంధించారు. ఈ పరిశ్రమను వ్యతిరేకిస్తూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిసాన్ సెజ్‌లో నిర్మించే రాంషీ బయో ప్రైవేట్ లిమిటెడ్ 370 కిలోలీటర్లు, గాయత్రీ రిన్యూస్ అండ్ అలైడ్ ఇండిస్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 కిలోలీటర్ల ఇథనాల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కిసాన్ సెజ్ పేరిట దాదాపు 27 ఏళ్ల క్రితం 2,776 ఎకరాల భూమిని సేకరించారు. ఎరువుల ఫ్యాక్టరీ, వ్యవసాయ పరిశ్రమల పేరుతో రైతుల నుంచి సేకరించి ఆ భూమిలో ఇంతకాలం ఏ పరిశ్రమ పెట్టకుండా చివరికి ప్రాణాలతో చెలగాటమాడే పరిశ్రమలు పెట్టడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిశ్రమ వలన తమ జీవనానికి, గ్రామాలకు, భూములకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాలుష్య కారక పరిశ్రమలు పెట్టవద్దని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు వర్గీకరణలోనే ప్రమాదకరమైన అంశాలు ఉన్నా, 'క్యాటగిరి ఏ' బదులు తక్కువ ప్రమాదాలున్న 'క్యాటగిరి బీ'గా చూపటంలోనే పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరి బట్టబయలవుతుంది. అసలు కిసాన్ సెజ్‌లో ప్రమాదకరమైన రసాయనాలను వెదజల్లే పరిశ్రమలకు అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇవ్వడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. చట్టబద్ధంగా చెల్లని టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఆధారంగా తయారైన లోపభూయిష్టమైన పర్యావరణ ప్రభావ నివేదికలతో (ఇఐఏ) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించటం ప్రజల హక్కులను హరించటం కిందకు వస్తుంది. వాయు కాలుష్యంపై సరైన అంచనాలు లేవు. ప్రధానంగా నీటిపై ఆధారపడే రెండు పెద్ద పరిశ్రమలను ఒకే ప్రాంతాల్లో నిర్మించటం ద్వారా ఏర్పడే నీటి కొరత గురించి పేర్కొనలేదు. ప్రమాదాల ప్రభావాన్ని, ఏరియా విస్తృతిని తగ్గించి చూపించారు. ఈ పరిశ్రమల వలన స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయనే స్పష్టత కూడా లేదు. మొత్తం ప్రక్రియలో ప్రజల భద్రత, నీటి వనరుల, పర్యావరణ పరిరక్షణ కంటే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో ప్రజలను మరింత సమస్యల ఊబిలోకి నెట్టటమే అవుతుంది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శ్రీహనుమాన్ బయో ఫ్యూయల్స్ సంస్థ పేరుతో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన



అనుమతులను రద్దు చేయమని 2024 జులై 12న ఎ.పి కాలుష్య నియంత్రణ మండలికి ఈ ప్రాంత రైతులు తమ అభ్యంతరాలను తెలియజేసినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. దీని గురించి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టటం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్లాంట్ వలన సాగునీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా ఉంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021లో 'ఇథనాల్ 20' అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో వాడుతున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలి. ఈ నిర్ణయం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. ఈ నిర్ణయాన్ని అదునుగా తీసుకొని బడా కార్పొరేట్ శక్తులు ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించాయి. ముందు కెసిఆర్ పాలనలో ఉన్న తెలంగాణలో 30 ప్రాంతాలలో అనుమతులు సంపాదించారు. 2024 అక్టోబర్‌లో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఆ ప్రాంత రైతులు, ప్రజాస్వామ్యవాదులతో ఏర్పాటైన పోరాట కమిటీ నాయకత్వాన రోజుల తరబడి నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. అంతేకాక, జాతీయ రహదారిని దిగ్బంధనం చేయడంతో చివరికి జిల్లా కలెక్టర్ వచ్చి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. రాజస్థాన్‌లో కూడా ఇదే తరహా ఉద్యమాలు సాగాయి. అలానే నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాటికీ రద్దు చేయకుండా నాటకాలు ఆడుతున్నది. మన రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్ శక్తులకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లా రాచర్లపాడు ప్రాంతం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇక్కడ పెడుతున్న రెండు ప్లాంట్లకు అనుమతులు ఇవ్వవద్దని రైతాంగం చేస్తున్న ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పెరుగుతున్న ఇంధన వనరుల కొరతను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకవైపుడ సోలార్ విద్యుత్తును సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇంధన పొదుపులో భాగంగా ఎప్పటి నుంచో ఎలక్ట్రిక్ రైళ్లను నడుపుతూ, ఇప్పుడు అన్ని స్థాయిలలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది. మరోవైపు పెట్రోలులో కలిపే ఇథనాల్ కోసం 'ఇథనాల్ 20' పేరుతో ప్లాంట్లకు పర్మిట్లు ఇవ్వటమంటే ఏమిటి? బడా కార్పొరేట్ శక్తులకు వరాలు ఇచ్చి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కదా! మొత్తంగా ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ విధ్వంసంతోపాటు నీటి కొరత, రెండు పెద్ద పరిశ్రమలను ఒకే ప్రాంతాల్లో నిర్మించటం ద్వారా

ఏర్పడే నీటి కొరత గురించి పేర్కొనలేదు. ప్రమాదాల ప్రభావాన్ని, ఏరియా విస్తృతిని తగ్గించి చూపించారు. ఈ పరిశ్రమల వలన స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయనే స్పష్టత కూడా లేదు. మొత్తం ప్రక్రియలో ప్రజల భద్రత, నీటి వనరుల, పర్యావరణ పరిరక్షణ కంటే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో ప్రజలను మరింత సమస్యల ఊబిలోకి నెట్టటమే అవుతుంది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శ్రీహనుమాన్ బయో ఫ్యూయల్స్ సంస్థ పేరుతో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయమని 2024 జులై 12న ఎ.పి కాలుష్య నియంత్రణ మండలికి ఈ ప్రాంత రైతులు తమ అభ్యంతరాలను తెలియజేసినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. దీని గురించి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టటం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్లాంట్ వలన సాగునీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా ఉంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021లో 'ఇథనాల్ 20' అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో వాడుతున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలి. ఈ నిర్ణయం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. ఈ నిర్ణయాన్ని అదునుగా తీసుకొని బడా కార్పొరేట్ శక్తులు ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించాయి. ముందు కెసిఆర్ పాలనలో ఉన్న తెలంగాణలో 30 ప్రాంతాలలో అనుమతులు సంపాదించారు. 2024 అక్టోబర్‌లో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఆ ప్రాంత రైతులు, ప్రజాస్వామ్యవాదులతో ఏర్పాటైన పోరాట కమిటీ నాయకత్వాన రోజుల తరబడి నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. అంతేకాక, జాతీయ రహదారిని దిగ్బంధనం చేయడంతో చివరికి జిల్లా కలెక్టర్ వచ్చి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. రాజస్థాన్‌లో కూడా ఇదే తరహా ఉద్యమాలు సాగాయి. అలానే నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాటికీ రద్దు చేయకుండా నాటకాలు ఆడుతున్నది. మన రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్ శక్తులకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లా రాచర్లపాడు ప్రాంతం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇక్కడ పెడుతున్న రెండు ప్లాంట్లకు అనుమతులు ఇవ్వవద్దని రైతాంగం చేస్తున్న ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పెరుగుతున్న ఇంధన వనరుల కొరతను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకవైపుడ సోలార్ విద్యుత్తును సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇంధన పొదుపులో భాగంగా ఎప్పటి నుంచో ఎలక్ట్రిక్ రైళ్లను నడుపుతూ, ఇప్పుడు అన్ని స్థాయిలలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది. మరోవైపు పెట్రోలులో కలిపే ఇథనాల్ కోసం 'ఇథనాల్ 20' పేరుతో ప్లాంట్లకు పర్మిట్లు ఇవ్వటమంటే ఏమిటి? బడా కార్పొరేట్ శక్తులకు వరాలు ఇచ్చి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కదా!

# విద్యార్థుల రవాణాలో కొత్త దిశగా సైబరాబాద్ పోలీసులు

**ట్రాఫిక్ రద్దీ నివారణే లక్ష్యం**

**డిజిటల్ పర్యవేక్షణతో భద్రతా బలోపేతం**

**జూన్ 2026 నుంచి అమలు**



సైబరాబాద్ ప్రాంతంలో విద్యార్థుల రవాణా వ్యవస్థను ఆధునికీకరించే దిశగా సైబరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ నాయకత్వంలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రయాణాన్ని సురక్షితంగా, తక్కువ ఖర్చుతో, డిజిటల్ పర్యవేక్షణలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం విద్యార్థులను స్కూళ్లకు, కళాశాలలకు వ్యక్తిగత వాహనాల ద్వారా తీసుకెళ్లడం వల్ల భారీ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను తగ్గించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించారు. డిమాండ్ ఆధారంగా వాహనాల సమీకరణ చేసి వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ వ్యవస్థలో పోలీసుల ద్వారా ధృవీకరించిన వాహనాలు మాత్రమే వినియోగంలో ఉంటాయి. సీసీ కెమెరాలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, తక్షణ స్పందన వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే సమాజంలో నిర్ధారిత వ్యక్తులను మొబిలిటీ సూపర్‌వైజర్లుగా నియమించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ప్రభుత్వ రవాణా సంస్థ వాహనాలతో పాటు ప్రైవేట్ వాహనాలను సమన్వయం చేసి నగరవ్యాప్తంగా సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించనున్నారు. యువతకు పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత భవిష్యత్తును అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రణాళిక 2026 జూన్ నుంచి దశల వారీగా అమలులోకి రానుంది.ఆలయానికి విచ్చేసిన భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించడం సంతోషంగా అనిపించిందని పేర్కొన్నారు. దర్శన సమయంలో ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు అందించిన సత్కారానికి మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ పరంపరలు, భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. సమన్వయం చేసి నగరవ్యాప్తంగా సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించనున్నారు. యువతకు పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత భవిష్యత్తును అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

**అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి.. పోలే అశోక్**



**వెల్దండ మార్చి 01 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**

మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని నాయకులు పోలే అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గెల్వయ్య అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం మాదిగల అమరవీరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలే అశోక్ మాట్లాడుతూ.. మాదిగ అమరవీరుల త్యాగం, మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ద్వారా మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. గత 75 సంవత్సరాలుగా రాని విద్యా ఉద్యోగ అవకాశాలు నేడు వర్గీకరణ తర్వాత పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ చిన్న పెద్దయ్య, ఈదులపల్లి శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్ ప్రకాష్, పకాడీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని లో పోలీసుల ఆపరేషన్ వజ్ర ప్రహార్







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని లో పోలీసుల ఆపరేషన్ వజ్ర ప్రహర్ చేపట్టారు. ఆదివారం రాష్ట్ర డిజిపి చేపట్టిన ఆపరేషన్ వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో కర్నూలు పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో అనుమానిత ప్రాంతాలు, అనుమానిత వ్యక్తుల ఇళ్ళ లో సోదాలు, పంటపొలాల్లో గంజాయి, నాటుసారా తయారీ, మద్యం అక్రమ విక్రయాలు, గుట్కా నిల్వలు వంటి అంశాలపై సోదాలు నిర్వహించారు.ఆదోని పోలీసులు వాల్మీకి నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.10 లీటర్ల నాటు సారా, 12 మద్యం సీసాలు, నంబర్ ప్లేట్ లేని 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, నల్లప్ప, రామలింగమయ్య, చంద్రశేఖర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షల వేళ.. ప్రశాంతత ముఖ్యం

**(పల్లె వెలుగు దినపత్రిక):**



మార్చి 16 నుంచి రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే 100 రోజుల ప్రణాళిక పేరుతో అన్ని సబ్జెక్టుల్లో రివిజన్, రోజువారీ పరీక్షల పేరుతో విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధత పొందుతున్నారు. ప్రీఫైనల్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. త్వరలో గ్రాండ్‌టెస్ట్‌లు కూడా జరగబోతున్నాయి. షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులను వారి సామర్థ్యాలను బట్టి పరీక్షల సన్నద్ధత కొనసాగుతోంది. పబ్లిక్ పరీక్షల సమయంలో సాధారణంగా విద్యార్థులు ఒత్తిడికి గురౌతుంటారు. ఇది ఏమాత్రం సరికాదు. ప్రశాంతంగా ఉండాలి. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలి. తద్వారానే పరీక్షల్లో మంచిగా పరీక్షలు రాసి తద్వారా మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది. ఏడాది పాటు చదివిన అంశాలే కాబట్టి అన్ని ప్రతిరోజూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను చదువుకుంటూ వెళ్లటం ఉత్తమం.

# విజయవాడలోని ఉత్సాహభరితంగా 'స్పోర్ట్స్ ఫెస్ట్'

**(పల్లె వెలుగు దినపత్రిక):**

విజయవాడలోని 10 మహిళా సంస్థల ఆధ్వర్యంలో 'గ్రాండ్ స్ప్రింట్ స్పోర్ట్స్ ఫెస్ట్ 2026' అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. శ్రీదుర్గా మల్లేశ్వర మహిళా కళాశాల క్రీడా మైదానంలో ఫిబ్రవరి 19, 20 తేదీల్లో జరిగిన ఈ ఫెస్ట్‌లో 7 రకాల (కోకో, కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, బాస్కెట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్) ఆటల పోటీలు నిర్వహించారు.రెండు రోజుల క్రీడోత్సవాలలో డిగ్రీ నుండి ఇంజనీరింగ్ వరకు 22 కాలేజీల నుండి 89 టీముల్లో 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన 'జై జవాన్..జై కిసాన్..' స్వాగత నృత్యం, 20వ తేదీన ఇన్‌స్ట్రుమెంట్లతో చేసిన రెండు ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు కనబరిచిన టీమ్ వర్క్, సమన్వయం, సమయపాలన, స్ట్రాటజీ, ఆత్మవిశ్వాసం, ధైర్యం, విజయం సాధించాలనే పట్టుదల, స్నేహపూర్వక పోటీతత్వం ప్రశంసనీయం. వారిలో ఉన్న క్రీడాశక్తి చూపరులను ఎంతగానో ఆశ్చర్యపరిచింది.మొదటిసారిగా ఆటల పోటీలు నిర్వహించాలని మా బృందం చర్చించినప్పుడు రకరకాల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాలేజీ యాజమాన్యాలు సహకరిస్తాయా, తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపటానికి అంగీకరిస్తారో లేదో అనే మీమాంసతో కాలేజీల్లో సర్వే చేశాం. ముందుగా విద్యార్థులను కలిసి ఆటలు పట్ల వారికున్న ఆసక్తిని అడిగి తెలుసుకున్నాం. వారు ఉత్సాహం చూపడంతో ప్రిన్సిపాళ్లను, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లను కలిసి ఆటల పోటీల ప్రాధాన్యతను వారితో చర్చించాం. వారు సుముఖత వ్యక్తం చేయటంతో ప్రారంభించిన క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి.క్రీడలు సరదా కోసమే కాదు. యువత సెల్ ఫోన్‌లకు, రీల్స్‌కీ అలవాటు పడుతున్నారు. గతంలో మెట్రోపాలిటన్ సిటీలో ఏర్పడిన పబ్‌కల్చర్‌డ కార్పొరేషన్, మున్సిపాలిటీ స్థాయి వరకు విస్తరించింది. ఇవి టీనేజ్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి కెరీర్ దెబ్బతింటోంది.ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా అనేక రూపాలలో 10 సంవత్సరాల పిల్లల నుండి పెద్దల వరకు చేరుతున్నాయి. యువతను పక్కదారి పట్టించడానికి మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారు. వీరిని ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగాడమంచి పౌరులుగా తయారు చేసేందుకు తల్లిదండ్రులు, విద్యాలయాలు ప్రధాన పాత్ర వహించాలి.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో పాల్గొంటే ఆరోగ్యం లభిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా మసలుకోవడానికి వీలవుతుంది. సమయ పాలన, నైపుణ్యాలు మెరుగుపడతాయి. లక్ష్యాలు నిర్దేశించుకోవడానికి, ఓటమి నుండి గుణపాఠాలు నేర్చుకోవడానికి, కులమత వ్యత్యాసాలు లేకుండా ఐక్యంగా పనిచేయడానికి దోహదపడతాయి. నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయి.బహుముఖ ప్రయోజనాలు ఉన్న ఆటపాటల్లో మహిళలు ఈనాటికీ వెనకబడి ఉన్నారు. అబ్బాయిలకు అన్ని అవకాశాలు ఇచ్చే తల్లిదండ్రులు ఈ ఆధునిక యుగంలో కూడా ఆడపిల్లలపై ఆంక్షలు విధిస్తున్నారు. మగపిల్లలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి ఆడపిల్లలపై ఆంక్షలు పెట్టడం వలన తీవ్ర వివక్షతకు దారితీస్తున్నది.వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023 నివేదిక ప్రకారం లింగ అంతరం పూర్తిగా నిర్మూలన కావటానికి సుమారు 131 సంవత్సరాలు పట్టవచ్చని అంచనా వేశారు. ఈ లెక్క ప్రకారం 2154వ సంవత్సరం నాటికి (అన్ని రంగాలను కలిపి అంచనా) లింగ సమానత్వం రావచ్చునేమో అన్నారు.కరణం మల్లీశ్వరి, పి.వి.సింధు, పి.టి.ఉష, మేరీ కోమ్, సైనా నెహ్వాల్, సాక్షి మాలిక్, మిథాలీ రాజ్ వంటి క్రీడాకారిణులు తమ విజయాలతో అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రతిష్టను తెచ్చారు.పాఠశాల స్థాయి నుండి సామాజిక దృక్పథంతో క్రీడలను తప్పనిసరి చేయాలి. క్రీడాకారిణుల విజయ గాథలను మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలి.సమయ పాలన, నైపుణ్యాలు మెరుగుపడతాయి. లక్ష్యాలు నిర్దేశించుకోవడానికి, ఓటమి నుండి గుణపాఠాలు నేర్చుకోవడానికి, కులమత వ్యత్యాసాలు లేకుండా ఐక్యంగా పనిచేయడానికి దోహదపడతాయి. నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయి.బహుముఖ ప్రయోజనాలు ఉన్న ఆటపాటల్లో మహిళలు ఈనాటికీ వెనకబడి ఉన్నారు. అబ్బాయిలకు అన్ని అవకాశాలు ఇచ్చే తల్లిదండ్రులు ఈ ఆధునిక యుగంలో కూడా ఆడపిల్లలపై ఆంక్షలు విధిస్తున్నారు. మగపిల్లలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి ఆడపిల్లలపై ఆంక్షలు పెట్టడం వలన తీవ్ర వివక్షతకు దారితీస్తున్నది.వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023 నివేదిక ప్రకారం లింగ అంతరం పూర్తిగా నిర్మూలన కావటానికి సుమారు 131 సంవత్సరాలు పట్టవచ్చని అంచనా వేశారు. నివేదిక ప్రకారం లింగ అంతరం పూర్తిగా నిర్మూలన కావటానికి సుమారు 131 సంవత్సరాలు పట్టవచ్చని అంచనా వేశారు. ఈ లెక్క ప్రకారం 2154వ సంవత్సరం నాటికి (అన్ని రంగాలను కలిపి అంచనా) లింగ సమానత్వం రావచ్చునేమో అన్నారు.కరణం మల్లీశ్వరి, పి.వి.సింధు, పి.టి.ఉష, మేరీ కోమ్, సైనా నెహ్వాల్, సాక్షి మాలిక్, మిథాలీ రాజ్ వంటి క్రీడాకారిణులు



తమ విజయాలతో అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రతిష్టను తెచ్చారు.పాఠశాల స్థాయి నుండి సామాజిక దృక్పథంతో క్రీడలను తప్పనిసరి చేయాలి. క్రీడాకారిణుల విజయ గాథలను మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలి.సమయ పాలన, నైపుణ్యాలు మెరుగుపడతాయి. లక్ష్యాలు నిర్దేశించుకోవడానికి, ఓటమి నుండి గుణపాఠాలు నేర్చుకోవడానికి, కులమత వ్యత్యాసాలు లేకుండా ఐక్యంగా పనిచేయడానికి దోహదపడతాయి. నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయి.బహుముఖ ప్రయోజనాలు ఉన్న ఆటపాటల్లో మహిళలు ఈనాటికీ వెనకబడి ఉన్నారు. అబ్బాయిలకు అన్ని అవకాశాలు ఇచ్చే తల్లిదండ్రులు ఈ ఆధునిక యుగంలో కూడా ఆడపిల్లలపై ఆంక్షలు విధిస్తున్నారు. మగపిల్లలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి ఆడపిల్లలపై ఆంక్షలు పెట్టడం వలన తీవ్ర వివక్షతకు దారితీస్తున్నది.వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023 నివేదిక ప్రకారం లింగ అంతరం పూర్తిగా నిర్మూలన కావటానికి సుమారు 131 సంవత్సరాలు పట్టవచ్చని అంచనా వేశారు. ఈ లెక్క ప్రకారం 2154వ సంవత్సరం నాటికి (అన్ని రంగాలను కలిపి అంచనా) లింగ సమానత్వం రావచ్చునేమో అన్నారు.కరణం మల్లీశ్వరి, పి.వి.సింధు, పి.టి.ఉష, మేరీ కోమ్, సైనా నెహ్వాల్, సాక్షి మాలిక్, మిథాలీ రాజ్ వంటి క్రీడాకారిణులు తమ విజయాలతో అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రతిష్టను తెచ్చారు.పాఠశాల స్థాయి నుండి సామాజిక దృక్పథంతో క్రీడలను తప్పనిసరి చేయాలి. క్రీడాకారిణుల విజయ గాథలను మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలి. క్రీడా కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా యువత ఆటల వైపు మొగ్గుతారు. మన దేశంలో మహిళల్లో క్రీడల పట్ల పెరుగుతున్న అవగాహన, ఆసక్తి, క్రీడాకారిణుల విజయాలు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయి. అయితే ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక దృక్పథంలో మార్పు, నిరంతర కృషి చేస్తేనే అన్నింటా లింగ సమానత్వ లక్ష్యాన్ని వేగంగా చేరుకోగలం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం.**

**మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 01**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి



సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులుకొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క





జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com